WWW.KALAMNIGHA.COM

# కలం నిఘా

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ గురువారం 13 ఫిబ్రవరి 2025

సంపుటి: 14, సంచిక: 315 పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## బెంగాల్‌లో ఒంటరి పోరు



**పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పరాజయం ఖాయమన్న బీజేపీ**

కోల్‌కతా ఫిబ్రవరి 12 (నిఘా న్యూస్): రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ ఒంటరి పోరాటం చేస్తుందని ఆ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ స్పష్టం చేశారు. పశ్చిమ బెంగాల్‌లో 2026 ఏప్రిల్-మే నెలల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో అధికార తృణమూల్ ..మిగతా 2లో

## విజయవాడ ఎగ్జిబిషన్‌లో అగ్నిప్రమాదం

**దగ్ధమైన పలు వ్యాపార స్టాళ్లు**



2



## అయోధ్య ఆలయ ప్రధాన అర్చకుడు కన్నుమూత

న్యూఢిల్లీ ఫిబ్రవరి 12 (నిఘా న్యూస్): అయోధ్య రామమందిర ప్రధాన అర్చకుడు ఆచార్య సత్యేంద్ర దాస్ (85) కన్నుమూశారు. స్ట్రోక్ రావడంతో ఆదివారం లక్నోలోని ఆస్పత్రికి తరలించామని, అక్కడ చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారని అధికారులు తెలిపారు.



## కాంగ్రెస్‌లో సీనియర్లకు ప్రాధాన్యత

**సీనియర్ నేతలు వీహెచ్ తదితరులకు కీలక పదవులు..?**

2

# మళ్లీ కుల గణన... తరువాతే ఎన్నికలు!

## కుల గణన సర్వేలో పాల్గొనని వారి కోసం మరోసారి అవకాశం



- ఈ నెల 16 నుండి 28 వరకు వివరాలు ఇవ్వడానికి అవకాశం
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై కేబినెట్‌లో తీర్మానం
- బీసీల రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పిస్తాం
- కుల గణన బిల్లు పార్లమెంటులో ఆమోదానికి కృషి
- దశాబ్దాల ఓబీసీల కలను నిజం చేసేందుకు కృషి
- రాష్ట్రంలో కులగణన సర్వే శాస్త్రీయంగా జరిగింది
- కెసిఆర్ కేటీఆర్ కుల గణనకు సహకరించలేదు
- మీడియా సమావేశంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

హైదరాబాద్ ఫిబ్రవరి 12 (నిఘా న్యూస్): బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఫిబ్రవరి 16 నుంచి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంలో మార్చిలో కేబినెట్‌లో తీర్మానం పెట్టనున్నట్లు వెల్లడించారు.

**బీసీల రిజర్వేషన్లకు చట్టబద్ధం**

శాసనసభలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లు ఆమోదంతో చట్టబద్ధం చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. కులగణన బిల్లును కేంద్ర ప్రభుత్వానికి పంపి, ఒత్తిడి తెచ్చి పార్లమెంటులో ఆమోదానికి కృషిచేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఓబీసీల రిజర్వేషన్ల కోసం వివిధ పార్టీల నాయకుల అభిప్రాయాలను తీసుకుని, రిజర్వేషన్లపై కలిసి వచ్చే పార్టీలను కలుపుకుని పోతామని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం



## రెండు కోట్ల మంది మహిళలకు... 4,782 మంది మహిళా పోలీసులు

**సహ చట్టం దరఖాస్తుకు డీజీపీ కార్యాలయ సమాధానం**

**పురుష పోలీసులకు మహిళల సమస్యలు చెప్పుకోలేక ఇబ్బందులు**

**తెలంగాణలో పరిస్థితి దారుణంగా ఉందన్న యాక్ చైర్మన్ రాజేందర్ పల్నాటి**

హైదరాబాద్ ఫిబ్రవరి 12 (నిఘా న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో మహిళల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. కాని మహిళల సంఖ్యను బట్టి వారికి రక్షణ కల్పించే మహిళ పోలీసులు సంఖ్య మాత్రం పెరగడం లేదు. తెలంగాణ రాష్ట్రంలో ఎంతమంది మహిళ పోలీసులు ఉన్నారో తెలపాలని యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ తెలంగాణ డిజీపి కార్యాలయానికి సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేయడం జరిగింది. వారు ఇచ్చిన సమాచారాన్ని యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి విడుదల ..మిగతా 2లో

## నోటాను కల్పిత అభ్యర్థిగా ప్రతిపాదించిన ఈసీ

**తీవ్రంగా వ్యతిరేకించిన రాజకీయ పార్టీలు**

**ఏకగ్రీవాల పేరుతో దందాలను అరికట్టాలన్న ఈసీ**

**రాజకీయ పార్టీల భేటీలో కుదరని ఏకాభిప్రాయం**

2

## ఉచిత బియ్యం, డబ్బులు ఇస్తే... కష్టపడేది ఎవరు



- సోమరులను తయారు చేస్తున్న ఉచిత పథకాలు
- ఎన్నికల సమయంలో ఉచితాలు ప్రకటించడం దారుణం
- కష్టపడకుండానే డబ్బులు వస్తే ఎవరు పనిచేస్తారు
- ప్రజల్లో కష్టపడే తత్వం తగ్గుతుంది.. ప్రజలకు సౌకర్యాలు కల్పించాలి
- అదే సమయంలో అభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలి
- రాజకీయ పార్టీల ఉచిత హామీలపై సుప్రీం వ్యాఖ్యలు

2

## ఫ్రాన్స్‌లో ముగిసిన మోడీ పర్యటన



**ఫ్రాన్స్‌లో యుద్ధవీరులకు నివాళి**

**మార్సెయిల్‌లో భారత కాన్సులేట్ కార్యాలయానికి ప్రారంభం**

న్యూఢిల్లీ ఫిబ్రవరి 12(నిఘా న్యూస్): ఫ్రాన్స్‌లో ప్రధాని నరేంద్ర మోదీ మూడు రోజుల అధికారిక పర్యటన కొనసాగుతోంది. ఇందులో భాగంగా బుధవారం పలు కార్యక్రమాల్లో మోదీ పాల్గొన్నారు. దక్షిణ మార్సెయిల్‌లోని మజార్గ్యూస్ యుద్ధ శ్మశానవాటికను సందర్శించి మొదటి, రెండవ ప్రపంచ యుద్ధంలో అమరులైన భారత జవాన్లకు శ్రద్ధాంజలి ఘటించారు. ప్రధాని వెంట ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మాక్రాన్ కూడా హాజరయ్యారు. మార్సెయిల్‌లో భారత కాన్సులేట్ కార్యాలయాన్ని కూడా మోదీ, మాక్రాన్ సంయుక్తంగా ప్రారంభించారు. కాంటినెంటల్ ఫ్రాన్స్‌లో తొలి భారత ..మిగతా 2లో

## చంద్రబాబుకు జగన్ వార్నింగ్

**వైసీపీ 2 పాలనలో ఎవరినీ వదిలిపెట్టం**

**హామీల అమలులో చేతులెత్తేసిన చంద్రబాబు**

**మరో 25 నుండి 30 సంవత్సరాలు రాజకీయాల్లోనే ఉంటాను**

**గుంటూరు నేతల సమావేశంలో జగన్**



అమరావతి ఫిబ్రవరి 12(నిఘా న్యూస్): ఏపి ప్రభుత్వం మీద వ్యతిరేకత రోజురోజుకీ పెరుగుతోందని వైఎస్ఆర్ సిపి పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. మళ్లీ అధికారంలోకి వచ్చేది తామేనని, అందరి లెక్కలు తేలుస్తామని ఘాటు వ్యాఖ్యలు చేశారు. బుధవారం ఉమ్మడి గుంటూరు జిల్లా వైఎస్సార్‌సీపీ నేతలతో జరిగిన భేటీలో ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ సిఎం చంద్రబాబు నాయుడు మోసాలను ప్రజల్లో మరింత ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఎన్నికల హామీల్లో ఏవీ నెరవేర్చడం లేదని దుయ్యబట్టారు. ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకత రోజు రోజుకీ ..మిగతా 2లో



## బీసీల లెక్కలు ఎప్పుడు సరి చేస్తారో చెప్పాలి

**ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన కాంగ్రెస్ ఎమ్మెల్సీ**

**మేధోమధన సదస్సులో తీన్మార్ మల్లన్న**

హైదరాబాద్ ఫిబ్రవరి 12(నిఘా న్యూస్): ఎవరైనా బీసీ జాతుల గొంతు మీద కాలు పెడతామని అంటే ఊరుకోం బిడ్డా, మీ అంతు చూస్తామని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఘాటు వ్యాఖ్యలు చేశారు. బంజారాహిల్స్ కళింగభవన్‌లో తెలంగాణ ..మిగతా 2లో

## దేవాలయాల నుండి డబ్బులు ఆశించడం దారుణం

**కేరళలో అగస్త్య మహర్షి ఆలయ సందర్శన**

**సనాతన ధర్మ యాత్రలో పవన్ కళ్యాణ్**



కొచ్చి నవంబర్ 12 (నిఘా న్యూస్): తిరుమల లడ్డూ వివాదంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. తిరుమల లడ్డూ వివాదం దురదృష్టకరం అని అన్నారు. ప్రస్తుతం సనాతన ధర్మ యాత్రలో ఉన్న పవన్ కళ్యాణ్ మీడియాతో మాట్లాడుతూ ఈమేరకు కీలక వ్యాఖ్యలు ..మిగతా 2లో

## కాంగ్రెస్‌కు కలుపుకుని పోవడం చేతకాదు



**స్థానిక ఎన్నికల్లో సీపీఐ పోటీలో ఉంటుంది**

**ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు సపోర్టు : ఎమ్మెల్యే కూనంనేని**

హైదరాబాద్ ఫిబ్రవరి 12(నిఘా న్యూస్): స్థానిక సంస్థల ఎన్నికల్లో బలంగా ఉన్న చోట పోటీ చేస్తామని,కాంగ్రెస్ పార్టీ కలిసి వస్తే ముందుకూ వెళ్తామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి,ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ..మిగతా 2లో



## బడ్జెట్‌పై మంత్రులతో బాబు సమీక్ష

**ఈ ఏడాది నుంచే సూపర్ సిక్స్ అమలుకు కసరత్తు**

అమరావతి ఫిబ్రవరి 12(నిఘా న్యూస్): వార్షిక బడ్జెట్‌పై ఇఎం చంద్రబాబు కసరత్తు మొదలు పెట్టారు. ఆయా శ్ఖలకు కేటాయింపులు, ఆదాయం, వ్యయాలపై మదింపు చేపట్టారు. ఈనెల 28న ఉభయ సభల్లో 2025-26 వార్షిక బ్జడెట్ ప్రవేశ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. 24 నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానుండటంతో వార్షిక బడ్జెట్‌పై సీఎం చంద్రబాబు ఉండవల్లిలోని తన నివాసంలో సమీక్షించారు. ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, ఇతర ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ ఏడాది నుంచి సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలని ఇప్పటికే ప్రకటించినందున బడ్జెట్‌లో అందుకు తగ్గ కేటాయింపులపై కీలకంగా చర్చించినట్టు తెలుస్తోంది. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాల అమలుకు ఈ ఏడాది నుంచే శ్రీకారం చుట్టేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. అటు పథకాలు, ఇటు అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయం చేసుకుంటూ బడ్జెట్ కేటాయింపులు చేయడం సర్కార్‌కు సవాల్‌గా మారింది. సవాళ్లను అధిగమించాల్సిన అంశాలపై అధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేసినట్టు తెలుస్తోంది.

# మళ్లీ కుల గణన తరువాతే ఎన్నికలు!

మొదటి పేజీ తరువాయి...

రిజర్వేషన్లు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని భట్టి వెల్లడించారు. దశాబ్దాల ఓబీసీల కలలను నిజం చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రిజర్వేషన్లపై రాజకీయపరంగా కుట్రలు చేస్తే తిప్పికొడతామని, రాజకీయ లబ్ధి పక్కన పెట్టి మద్దతు పలకాలని కోరుతున్నట్లు చెప్పారు. జనాభాలో 50 శాతానికిపైగా ఉన్నవారికి న్యాయం చేయాలనేది తమ ఆలోచనని, లక్ష్యాలు చేరడానికి భారం మోయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఈ కులగణన లెక్కలను మార్చి మొదటి వారంలో క్యాబినెట్‌లో పెట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పించడానికి తీర్మానం చేస్తాం. బిల్లును శాసన సభలో పాస్ చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపుతాం. అలాగే బిల్లుపై పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి ఆమోదం పొందటం కోసం ప్రయత్నం చేస్తాం. బలహీన వర్గాలకు చట్టబద్ధంగా రిజర్వేషన్లను కల్పించడానికి ఈ



నిర్ణయం తీసుకున్నాం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కులగణన సర్వేలో పాల్గొనని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రజలకు సూచించారు. రాష్ట్ర జనాభా లెక్కల్లో వచ్చేలా చూసుకోవాలని అన్నారు. రాష్ట్రంలో కులగణన సర్వే శాస్త్రీయంగా జరిగిందని మరోసారి తెలిపారు. కులగణన సర్వే చేసి లెక్కలు శాసనసభలో ప్రవేశపెట్టామని, కులగణన సర్వేలో 3.1 శాతం మంది పాల్గొనలేదని, కొందరు ఉద్దేశ పూర్వకంగానే లెక్కలు ఇవ్వడానికి ముందుకు రాలేదని వెల్లడించారు. కేసీఆర్, కేటీఆర్ వంటి వారు ఉద్దేశపూర్వకంగానే సర్వేకు సహకరించలేదని భట్టి మీడియాకు తెలిపారు.

మరోసారి కులగణన జరగనున్న కారణంగా స్థానిక ఎన్నికలు వాయిదా పడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కులగణన సర్వే చేయాలన్న ప్రభుత్వ నిర్ణయంతో స్థానిక ఎన్నికలు ఆలస్యం కానున్నాయి. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పొందాక ఎన్నికలను నిర్వహించే అవకాశం ఉంది.



## ఫ్రాన్స్‌లో ముగిసిన
# మోడీ పర్యటన

మొదటి పేజీ తరువాయి...

రాయబార కార్యాలయం ప్రారంభించడం ద్వారా ఇరుదేశాల మధ్య మరింత లోతైన సంబంధాలు ఏర్పడటంతో పాటు ఇరుదేశాల ప్రజల మధ్య సంబంధాలు, మల్టీ డైమన్షయల్ రిలేషన్‌షిప్‌కు బలం చేకూరిందని భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ తెలిపారు. దీనికి ముందు పారిస్‌లో జరిగిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సమ్మిట్‌లో మాక్రాన్‌తో కలిసి సదస్సుకు మోద అధ్యక్షత వహించారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇచ్చిన విందులో పాల్గొన్నారు. ఫ్రాన్స్ పర్యటన అనంతరం ప్రధాని అమెరికా పర్యటనకు బయలుదేరుతున్నారు. రెండో దఫా అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ పగ్గాలు చేపట్టిన తర్వాత ఆదేశంలో మోదీ పర్యటించనుండటం ఇదే ప్రథమం.

## విజయవాడ ఎగ్జిబిషన్‌లో
# అగ్నిప్రమాదం

### దగ్ధమైన పలు వ్యాపార స్టాళ్లు

విజయవాడ ఫిబ్రవరి 12 (నిఘా న్యూస్): విజయవాడ నగరంలోని సితార గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన జలకన్య ఎగ్జిబిషన్‌లో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఎగ్జిబిషన్ పూర్తిగా దగ్ధమైంది. ఈ ఎగ్జిబిషన్‌లో వంట సామాగ్రిలో గ్యాస్ బండలు ఉండడంతో,అవి సైతం పేలాయి. ఈ ప్రమాదంతో ఈ ఎగ్జిబిషన్ పరిసర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న ప్రజలు భయంతో పరుగులు తీశారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బందితోపాటు పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్నారు. అనంతరం మంటలను అదుపులోకి తీసుకు వచ్చేందుకు అగ్నిమాపక సిబ్బంది ప్రయత్నిస్తున్నారు. అగ్నిప్రమాదం ఘటనపై విజయవాడ వెస్ట్ డివిజన్ ఏసీపీ ఎన్ఎస్వీకే దుర్గారావుకు ఫోన్ చేసి హోం మంత్రి అనిత ఆరా తీశారు. ఈ ప్రమాదంలో ప్రాణ, ఆస్తి నష్టం ఏమైనా జరిగిందా అంటూ వివరాలు అడిగి ఆమె తెలుసుకున్నారు. గ్యాస్ సిలిండర్ పేలుడు కారణంగానే మంటలు వ్యాపించాయని అయితే వాటిని అదుపులోకి తీసుకు వచ్చామని హోం మంత్రి అనితకు ఆయన వివరించారు.

## ఉచిత బియ్యం, డబ్బులు ఇస్తే...
# కష్టపడేది ఎవరు



న్యూఢిల్లీ ఫిబ్రవరి 12(నిఘా న్యూస్): ఉచిత పథకాలతో ప్రజల్లో కష్టపడే తత్వం పోతోందని, వారు పనులకు దూరంగా ఉంటున్నారని, రాజకీయ పార్టీల ఉచిత పథకాలను ఉద్దేశిస్తూ సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్నికల సమయంలో ఆయా రాజకీయ పార్టీలు ఉచితాలను ప్రకటించే పద్ధతి మంచి కాదని వ్యాఖ్యానించింది. పట్టణ ప్రాంతాల్లో నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించాలని దాఖల్కైన పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం. ఉచితాలపై ఈ వ్యాఖ్యలు చేసింది. 'ఉచిత పథకాలు మంచివి కావు. దురదృష్ట వశాత్తూ వీటి కారణంగా ప్రజలు కష్టపడి పని చేసేందుకు ఇష్టపడడం లేదు. ఉచితంగా రేషన్, డబ్బులు అందుతున్నాయి. ఎలాంటి పని చేయకుండానే డబ్బులు వస్తుండటంతోనే ఇలా జరుగుతోంది. ప్రజలకు సౌకర్యాలు అందించాలన్న ప్రభుత్వాల ఉద్దేశం మంచిదే. కానీ, వారిని దేశ అభివృద్ధిలో భాగం చేయాలి. ఉచితాల ద్వారా అలా జరుగుతోందా, ఎన్నికల్లో ఉచిత పథకాలు ప్రకటించే పద్ధతి సరైనది కాదు' అని జస్టిస్ బీఆర్.గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిష్‌తో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. కేంద్రప్రభుత్వం పట్టణ పేదరిక నిర్మూలన మిషన్‌ను పూర్తి చేసే పనిలో ఉందని, నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించడంతో పాటు పలు సమస్యలను పరిష్కరించేందుకు యోచిస్తున్నట్లు అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి ఈసందర్భంగా ధర్మాసనానికి తెలిపారు. దీనిపై న్యాయస్థానం స్పందిస్తూ, ఈ నిర్మూలన మిషన్ ఎంతకాలం పాటు పని చేస్తుందో తెలియజేయాలని కేంద్రాన్ని ఆదేశించింది. ఈ పిటిషన్‌ను మరో ఆరు వారాల తర్వాత విచారిస్తామని వాయిదా వేసింది.

## కాంగ్రెస్‌కు కలుపుకుని
# పోవడం చేతకాదు

మొదటి పేజీ తరువాయి...

ఎన్నికల్లో హస్తం పార్టీ అభ్యర్థికే తమ మద్దతు ఇస్తున్నామని, టీచర్ అభ్యర్థుల్లో ఎవరికి మద్దతు ఇవ్వాలనే దానిపై చర్చిస్తున్నామని తెలిపారు.బుధవారం సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడి యాతో మాట్లాడుతూ 'ఢిల్లీ ఎన్నికల ఫలితా లతో దేశ రాజకీయాలు ప్రమాదంలో పడ్డాయి. ఇండియా కూటమి విచ్ఛిన్నం అయ్యే పరిస్థితి ఏర్పడింది. ఆర్ఎస్ఎస్ బలగాలను మోహరించి ప్రజల మైండ్ సెట్ ను మార్చేస్తున్నారు.మత రాజ్యంగా మార్చే కుట్రలు జరుగుతు న్నాయి. రామరాజ్యం పేరుతో చిలుకూరి బాలాజీ టెంపుల్ ప్రధాన అరకుడిపై దాడి చేశారు. కాంగ్రెస్ పార్టీకి కలుపుకుని పోవడం చేతకావడం లేదు. కుల గణనపై బీజేపీ రాజకీయం చేస్తుంది. మావోయిస్టుల ఎన్‌కౌంటర్‌పై న్యాయ విచారణ జరిపించాలి. 2026 మార్చి నాటికి నక్సలిజాన్ని అంతం చేస్తామని అమిత్ షా అన్నారు. చెడ్డ వాటికి ముహూర్తం పెట్టే వాళ్లు రాక్షసులు. దోపిడి, దొంగతనాలు, కుంభకోణాలు చేసిన వాళ్లు చట్టసభల్లో కూర్చుంటు న్నారు. అం తర్జాతీయ న్యాయ సూత్రాలకు ఇది విరుద్ధం. ఎస్సీ వర్గీకరణ, బీసీ కుల గణన చేయడాన్ని స్వాగతిస్తున్నం. రాష్ట్ర ప్రభుత్వం మొండిపోకడకు వెళ్లకుండా ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని అన్నారు. దొంగతనాలు, కుంభకోణాలు చేసిన వాళ్లు చట్టసభల్లో కూర్చుంటున్నారు. అం తర్జాతీయ న్యాయ సూత్రాలకు ఇది విరుద్ధం. ఎస్సీ వర్గీకరణ, బీసీ కుల గణన చేయడాన్ని స్వాగతిస్తున్నం. రాష్ట్ర ప్రభుత్వం మొండిపోకడకు వెళ్లకుండా ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని అన్నారు.

## రెండు కోట్ల మంది మహిళలకు...
# 4,782 మంది మహిళా పోలీసులు

మొదటి పేజీ తరువాయి...

చేశారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖలో అన్ని విభాగాల్లో కలిపి మొత్తం 76,292 మంది అధికారులు, సిబ్బంది ఉన్నారు. అందులో మహిళా అధికారులు, సిబ్బంది 4,782 మంది మాత్రమే. వీరిలో ఎస్పీ నుంచి డీజీ స్థాయి వరకు 67 మంది, కానిస్టేబుల్ నుంచి డీఎస్పీ వరకు 3,642 మంది, సాయుధ విభాగం(ఏఆర్)లో 1,073 మంది మహిళలు ఉన్నారు. వీరితోపాటు 868 మంది మహిళలు హోంగార్డులుగా ఉన్నారని సమాచారాన్ని వారు విడుదల చేశారు. జిల్లా కేంద్రాల్లోనే కాకుండా ప్రతి నియోజకవర్గ పరిధిలో మహిళా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పెరిగిన మహిళల జనాభాకు అనుగుణంగా మహిళా పోలీస్ సిబ్బంది లేరని చెప్పారు. చాలా మంది యువతులు, మహిళలు మగ పోలీసల వద్ద అన్ని విషయాలు చెప్పుకోలేని పరిస్థితి ఉందని పేర్కొన్నారు.



మహిళలు స్టేషన్‌కు వచ్చినప్పుడు మహిళా పోలీసలు వారికి ధైర్యం చెప్పి, అండగా నిలబడేలా పరిస్థితులు కల్పించాలని రాజేంద్ర పల్నాటి కోరారు.

## నోటాను కల్పిత అభ్యర్థిగా
# ప్రతిపాదించిన ఈసీ

### తీవ్రంగా వ్యతిరేకించిన రాజకీయ పార్టీలు
### ఏకగ్రీవాల పేరుతో దందాలను అరికట్టాలన్న ఇసి
### రాజకీయ పార్టీల భేటీలో కుదరని ఏకాభిప్రాయం




హైదరాబాద్ ఫిబ్రవరి 12 (నిఘా న్యూస్): స్థానిక సంస్థల ఎన్నికల్లో నోటాను కల్పిత అభ్యర్థిగా పెట్టాలా వద్ద అనే అంశం రాజ కీయ పార్టీల్లో మిశ్రమ స్పందన వ్యక్తం అయింది. కాంగ్రెస్ పార్టీ ఈ పద్ధతిని వ్యతిరేకించగా బిఆర్ఎస్ పార్టీ స్వాగతించింది. బీజేపీ మా త్రం రాష్ట్ర ఎన్నికల సంఘంకి ఆ అధికారం లేదని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉందని చెప్పింది. సిపిఎం నోటా ఉండాలని, కానీ అభ్యర్థిగా గుర్తించొద్దని స్పష్టం చేసింది. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో రాష్ట్ర ఎన్నికల సంఘం భేటీ అయింది. ట్రయల్ ప్రాతిపదికన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నోటాను కూడా ఒక కల్పిత అభ్యర్థిగా పెట్టాల వద్దా అనే అంశం రాజకీయ పార్టీ ల అభిప్రాయం తీసుకుంది. రాజకీయ పార్టీల ముందు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రతిపాదనలు పెట్టింది. ఎన్నికల ఫలితాలను ప్రకటించేటప్పుడు నోటాను 'కల్పిత ఎన్నికల అభ్యర్థి'గా పరిగణించడం, పోటీ చేస్తున్న అభ్యర్థి 'కల్పిత ఎన్నికల అభ్యర్థి' అంటే నోటా అత్యధిక సంఖ్యలో సమాన ఓట్లను పొందినట్లయితే, పోటీ చేస్తున్న అభ్యర్థి ఎన్నికైనట్లు ప్రకటించడం. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులందరూ వ్యక్తిగతంగా 'కల్పిత ఎన్నికల అభ్యర్థి' అంటే నోటా కంటే తక్కువ ఓట్లు పొందినట్లయితే, పోటీ చేస్తున్న అభ్యర్థులలో ఎవరూ ఎన్నికైనట్లు ప్రకటించబడరు. ఎవరు ఎన్నిక కానట్లు అయితే, ఆ స్థానానికి తిరిగి ఎన్నిక నిర్వహించబడుతుంది. నోటా కంటే తక్కువ ఓట్లు పొందిన పోటీ చేస్తున్న అభ్యర్థులందరూ తిరిగి ఎన్నికల్లో పోటీ చేయడానికి అర్హులు కారు. తిరిగి ఎన్నికలో, నోటాకు మళ్లీ అత్యధిక ఓట్లు వస్తే, తదుపరి ఎన్నికలు నిర్వహించబడవు, అత్యధిక ఓట్లు ఉన్న పోటీ చేస్తున్న అభ్యర్థి ఎన్నికైనట్లు ప్రకటించబడుతుంది. ఈ ప్రతిపాదనలు పై రాజకీయ పార్టీ లు భిన్న అభిప్రాయాలను వెలిబుచ్చాయి. కాంగ్రెస్ పార్టీ కల్పిత అభ్యర్థిగా పరిగణించడాన్ని వ్యతిరేకించింది? నోటా ఎక్కువ ఓట్లు వచ్చి ఎన్నికలు మళ్ళీ నిర్వహించాలని అంటే అటు ప్రభుత్వానికి, ఇటు అభ్యర్థులకు ఖర్చు పెరుగుతుందని ఆ పార్టీ నేతలు అన్నారు. ఏకగ్రీవానికి బెదిరింపులు, బలప్రదర్శన చేసే అవకాశం ఉందనీ ఆ పార్టీ పేర్కొంది. సుప్రీంకోర్టులో కేసు ఉందని మా అభిప్రాయం ఇప్పుడే చెప్పలేమని బీజేపీ అంది. స్టేట్ ఎలక్షన్ కమిషన్‌కు ఈ విషయంపై నిర్ణయం తీసుకునే అవకాశం లేదనీ పంచాయతీ ఎన్నికలు ఎలా నిర్వహించాలనే నిర్ణయం తీసుకోవాల్సింది ప్రభుత్వం అని స్పష్టం చేసింది. నోటా తో ఎన్నిక ఉండాలని సుప్రీంకోర్టు ఇప్పటికే చెప్పింది. నోట ఉండాలని అయితే అభ్యర్థి కంటే నోటాకు ఎక్కువ ఓట్లు వస్తె రీ ఎలక్షన్ కరెక్ట్ కాదనీ సిపిఎం చెప్పింది?.తమ అభిప్రాయాన్ని రెండు రోజుల్లో చెప్తామని టిటీడీపీ చెప్పగా సింగల్ కాండిడేట్ ఉన్నా నోటా ఉండాలన్న జనసేన పార్టీ.. చెప్పింది. రాష్ట్రంలో సర్పంచ్ పదవుల వేలంను అరికట్టడానికి కల్పిత అభ్యర్థి నిర్ణయం అని రాష్ట్ర ఎన్నికల సంఘం అంటుంది. ఇప్పటికే మహారాష్ట్ర, హర్యానా రాష్ట్రాలు కల్పిత అభ్యర్థి విధానంను అవలంభిస్తున్నాయని ఎన్నికల సంఘం రాజకీయ పార్టీ ల ముందు పెట్టింది.



## కాంగ్రెస్‌లో
# సీనియర్లకు ప్రాధాన్యత

### సీనియర్ నేతలు వీహెచ్ తదితరులకు కీలక పదవులు..?

హైదరాబాద్ ఫిబ్రవరి 12(నిఘా న్యూస్): సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో మొదటి నుంచి ఉన్న సీనియర్లకు గౌరవం ఇస్తూనే తగిన పదవులు కట్టబెట్టేందుకు కసరత్తు చేస్తున్నారు. అందున స్థానిక సంస్థల ఎన్నికలు కూడా సమీపిస్తున్నందున సీనియర్లతో కలిసి ప్రయాణం చేసేందుకు సిద్ధమవుతున్నారు. అందుకే మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పోస్టుల పైన కాంగ్రెస్ అధి నాయకత్వం ఆచి తూచి వ్యవహరిస్తోంది. ఈ నెలాఖరులో తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. పార్టీలో సీనియర్లకు ప్రాధాన్యత పైన రాహుల్ గాంధీ ఇప్పటికే సీఎం రేవంత్‌కు స్పష్టత ఇచ్చినట్లు తెలుస్తోంది. అందులో భాగంగా వీహెచ్ కు కీలక పదవి ప్రకటనకు ముఖ్యమంత్రి సిద్ధం అవుతున్నట్లు సమాచారం. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు పూర్తయింది. పార్టీ సీనియర్లు ఇంకా కొందరికి ప్రాధాన్యత దక్కటం లేదు. ఈ అంశం పైన ఢిల్లీకి లేఖలు వెళ్లాయి. దీంతో, రాహుల్‌గాంధీ పార్టీ సీనియర్లకు తగిన గుర్తింపు ఇవ్వాలని రేవంత్ కు స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. అందులో భాగంగా వారికి పదవుల పైన రేవంత్ కసరత్తు చేస్తున్నారు. పార్టీ సీనియర్ నేత వీహెచ్ కు కీలక పదవి దక్కే అవకాశం కనిపిస్తోంది. వీహెచ్ పార్టీ అధికారంలోకి వచ్చిన రాజ్యసభ సీటు ఆశించారు. అవకాశం వస్తే ఖమ్మం నుంచి పార్లమెంట్ కు పోటీ చేయాలని భావించారు. కానీ, సామాజిక – క్షేత్ర స్థాయి పరిస్థితుల్లో ఆయనకు అవకాశం దక్కలేదు. ఇప్పుడు వీహెచ్ కు కొత్త పదవి పైన కసరత్తు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. శాసనమండలి ఛైర్మన్ పదవి వీహెచ్ కు ఇవ్వటం పైన ప్రతిపాదన తెర మీదకు వచ్చింది. రెండు నెలల్లో ఖాళీ కానున్న ఎమ్మెల్యే కోటా నుంచి వీహెచ్ ను ఎమ్మెల్సీగా ఎంపిక చేయనున్నారు. గతంలోనే వీహెచ్ కు బీసీ కమిషన్ ఛైర్మన్ గా నియమించాలని రేవంత్ భావించారు. అందుకు వీహెచ్ అంగీకరించలేదు. దీంతో, నిరంజన్ కు ఆ పదవి ఖాయమైంది. ఇప్పుడు అసెంబ్లీ స్పీకర్ గా ఎస్సీ వర్గానికి చెందిన ప్రసాద్ కుమార్ ఉన్నారు. మండలి ఛైర్మన్ గా వీహెచ్ కు ఇవ్వాలనేది తాజాగా నిర్ణయం తీసుకున్నారు. ఈ అంశం పైన ఢిల్లీ స్పష్టత ఇచ్చినట్లు తెలుస్తోంది. శాసనమండలి ఛైర్మన్ పదవితో పాటుగా వీహెచ్‌కు కాంగ్రెస్ పార్టీ ఓబీసీ విభాగం జాతీయ ఛైర్మన్ గా నియమించే అంశం పైన చర్చ జరుగుతోంది. తెలంగాణలో కుల గణన తరువాత కాంగ్రెస్ పార్టీ నేతలు బీసీలకు ప్రాధాన్యత ఇచ్చేలా నిర్ణయాల పైన కసరత్తు చేస్తున్నారు. అందులో భాగంగా పార్టీకి తొలి నుంచి అంకిత భావంతో పని చేస్తున్న బీసీ నేతలకు పదవులు ఇవ్వాలని తాజాగా ఢిల్లీ లో జరిగిన సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. వీహెచ్ తో పాటుగా పార్టీలో పలు కీలక పదవుల ను బీసీ నేతలకు ఖరారు చేసే అవకాశం కనిపిస్తోంది. పీసీసీ చీఫ్ పదవి సైతం బీసీ వర్గానికి కేటాయించిన అధినాయకత్వం త్వరలోనే కీలక నిర్ణయాలు ప్రకటించేందుకు సిద్దం అవుతోంది.

# చంద్రబాబుకు జగన్ వార్నింగ్

మొదటి పేజీ తరువాయి...

తీవ్రమవుతోందని జగన్ తెలియజేశారు. సూపర్ సిక్స్ హామీల అమలుపై చంద్రబాబు చేతు లెత్తేశారని విమర్శలు గుప్పించారు. అందుకే ఏవేవో సాకులు చెబుతూ, అవి ప్రజలు నమ్మేలా ప్రచారం చేస్తున్నారని జగన్ మండిపడ్డారు. చంద్రబాబు వంచన, దారుణ మోసాలను మరింత లోతుగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అందుకోసం రోజూ ప్రజల్లో ఉండాలని, ప్రజలతో మరింత మమేకం కావాలని జగన్ స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన మాటను గాలికి వదిలేసిన చంద్రబాబు ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో దారుణమైన పరిస్థితులు తప్పవని అన్నారు. '201924 మధ్య జగన్ 1.0 ప్రభుత్వం నడిచింది. ఆ టైంలో చరిత్రలో ఎప్పుడూ చూడని విధంగా పాలన నడిచింది. లంచాలకు తావు లేకుండా రూ. 2.71 లక్షల కోట్లు డీబీటీ చేశాం. కోవిడ్ వల్ల ఆదాయం తగ్గినా హామీలు అమలు చేశాం. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాం. కనివినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేశాం. మనం చేసిన అభివృద్ధి ప్రజల కళ్ల ముందే ఉంది. ఇప్పుడు చంద్రబాబు ఇచ్చిన హామీలను ఎగ్గొట్టారు. బాబు మేనిఫెస్టోను చెత్తబుట్టలో వేశారు. రాష్ట్రంలో విద్య, వైద్యం, పారిశ్రామిక రంగాలు తిరోగమనంలో ఉన్నాయి. మన హయాంలోని పథకాలన్నీ రద్దు చేశారు. మొన్నటి ఎన్నికల్లో 40 శాతం ఓట్లు వచ్చాయి. కూటమి కంటే మనకు 10 శాతం ఓట్లు మాత్రమే తగ్గాయి. కారణం వారిలా నేను అబద్ధాలు చెప్పలేకోవడం, కానీ, జగన్.. కార్యర్తలు, ప్రజలందరి మనసులో ఉన్నాడు. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీత ఉండాలి. మీ జగన్ మరో 25-30 సంవత్సరాలు రాజకీయాల్లో ఉంటాడు. మనం ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చాం. ప్రజల కోసం ఇన్ని బటన్లు నొక్కిన మనకే ఈ పరిస్థితి ఉంటే, రేపు ఇచ్చిన హామీలను గాలి కొదిలేసిన ఈ సర్కార్ పరిస్థితి ఏంటని అన్నారు. రాష్ట్రంలో స్కాంలు తప్ప ఏం జరగడం లేదు. దోచుకోవడం, పంచుకోవడమే జరుగుతోంది. ప్రశ్నిస్తున్నవారిపై 111 సెక్షన్ కేసులు పెడుతున్నారు. తీవ్రవాదులపై పెట్టే కేసులతో వేధించి జైళ్లలో పెడుతున్నారు. వైఎస్సార్‌సీపీ కేడర్ అరెస్టులకు భయపడొద్దు. మంచి పాలన చేస్తే ప్రజలు ఆదరిస్తారు. ఇలాంటి అన్యాయాలు చేస్తే ప్రజలే గుణపాఠం చెప్తారని అన్నారు. రాబోయేది జగన్ 2.0 పాలన. మళ్లీ అధికారంలోకి వస్తాం. అందరి లెక్కలు తేలుస్తాం. అన్యాయాలు ఎవరు చేసినవా వదిలిపెట్టం. తప్పు చేసిన వారిని చట్టం ముందు నిలబెడతాం. మన పాలనలో రెండున్నరేళ్లు కోవిడ్ ఉంది అందుకే కార్యకర్తలకు చేయాల్సింది చేయలేకపోయాం. జగన్ 2.0లో ప్రతీ కార్యకర్తకు తోడుంటాం. వాళ్ల ఇంటి పెద్దన్నగా వారికి తోడుగా ఉంటా' అని వైఎస్ జగన్ మరోసారి ఉద్ఘాటించారు. ఈ భేటీకి హాజరైన మాజీ మంత్రులు అంబటి రాంబాబు, మేరుగ నాగార్జున, విడదల రజని, ఎంపీ అయోధ్య రామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పిన్నెల్లి, కాసు, బొల్లా సహా నియోజకవర్గాల సమన్వయ కర్తలు తదితరులు హాజరయ్యారు. అలాగే ఎంపీపీలు, జడ్పీటీసీలు, మున్సిపల్ చైర్ పర్సన్లు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.



# దేవాలయాల నుండి డబ్బులు ఆశించడం దారుణం

మొదటి పేజీ తరువాయి...

చేశారు. ఆలయాల నుంచి ఎవరూ డబ్బులు ఆశించకూడదని కానీ అలా జరగకపోవడం బాధాకరమని అన్నారు. ఘటనకు బాధ్యులైన నిందితులు అరెస్టయ్యారని అన్నారు. తిరుమల కల్తీ నెయ్యి కేసులో ఇటీవల సీబీఐ నలుగురిని అరెస్ట్ చేసిన క్రమంలో పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.సనాతన ధర్మ యాత్రలో భాగంగా బుధవారం కేరళ, తమిళనాడులోని వివిధ పవిత్ర స్థలాలకు పవన్ కళ్యాణ్ తీర్థయాత్ర ప్రారంభించారు.ఈ సందర్భంగా తమిళనాడులోని పవిత్ర స్థలాలకు ఆధ్యాత్మిక యాత్రకు బయలుదేరారు. కొచ్చి అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న ఆయన తన ప్రయాణంలో శ్రీ అగస్త్య మహర్షి ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత పవన్ కల్యాణ్ కేరళ పర్యటనకు వెళ్లారు. సనాతనధర్మ పరిరక్షణలో భాగంగా కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లోని పలు ఆలయాలను పవన్ సందర్శించనున్నారు. దీనిలో భాగంగా బుధవారం ఆయన కేరళలోని కొచ్చి సమీపంలో ఉన్న అగస్త్య మహర్షి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. పవన్ కల్యాణ్ వెంట ఆయన కుమారుడు అకీరానందన్, తితిదే బోర్డు సభ్యుడు ఆనంద్‌సాయి ఉన్నారు. బుధవారం సాయంత్రం తిరువనంతపురంలోని పరశురామ స్వామి ఆలయాన్ని పవన్ సందర్శించారు. మూడు రోజుల పర్యటనలో అనంత పద్మనాభస్వామి, మధుర మీనాక్షి, అగస్త్య జీవసమాధి, కుంభేశ్వర, స్వామిమల్కెయ్, తిరుత్తణి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాలకు పవన్ వెళ్లనున్నారు.

## బెంగాల్‌లో
# ఒంటరి పోరు

మొదటి పేజీ తరువాయి...

కాంగ్రెస్ ఒంటరిగానే పోటీ చేస్తుందని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పార్టీ శాసనసభాపక్ష సమావేశంలో ప్రకటించారు. పార్టీ అధికార పత్రిక జాగో బంగ్లా ఈ విషయం వెల్లడిరచింది. తమకు ఎవరి మద్దతు అవసరం లేదని స్పష్టంచేసింది. ఇండియా బ్లాక్‌లోని కాంగ్రెస్, తదితర పార్టీలతో పొత్తు లేకుండా టీఎంసీ ఒక్కటే మూడింట రెండు వంతుల మెజారిటీతో గెలిచి బెంగాల్‌లో వరుసగా నాలుగోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని మమత ధీమా ప్రకటించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీలు వేర్వేరుగా పోటీచేయడం వల్ల ఓట్లు చీలి భాజపా గెలవడంతో అందరికీ భయం పట్టుకున్నందునే తృణమూల్ ఇలాంటి అనవసర వ్యాఖ్యలు చేస్తోందని పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ పార్టీ వ్యాఖ్యానించింది. మరోవైపు ఢిల్లీలో ఉచితాలు పంచినా ఆప్ ఓడిపోయినట్లే బెంగాల్‌లో కూడా టీఎంసీ పరాజయం పాలవుతుందని రాష్ట్ర భాజపా నాయకులు హెచ్చరించారు. కాంగ్రెస్ వెన్నుపోటు వల్లే ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఓడిపోయిందని, ప్రతిపక్ష ఇండియా కూటమిలో కొనసాగే హక్కు కాంగ్రెస్‌కు లేదని టీఎంసీ లోక్ సభ సభ్యుడు కీర్తి ఆజాద్ ఢిల్లీలో విమర్శించారు. కాంగ్రెస్ మునిగిపోతున్న పడవ అయినా అది మిత్రపక్షాలను వెన్నుపోటు పొడుస్తూనే ఉందని వ్యాఖ్యానించారు. భాజపా ఇతర పార్టీలతో కలిసి రాష్ట్రాల్లో అధికారంలోకి వచ్చిందనే వాస్తవాన్ని కాంగ్రెస్ గ్రహించడం లేదన్నారు. కాంగ్రెస్‌కు దురహంకారం ఎక్కువని, ఇండియా కూటమికి మమతా బెనర్జీయే నాయకత్వం వహించాలని ఆజాద్ పేర్కొన్నారు. మరోవైపు ఇండియా కూటమి లోక్‌సభ ఎన్నికల్లో భాజపాను ఓడించేందుకు కూటమి కట్టిందని, రాష్ట్రాలలో కూటమి కట్టే విషయమై విడిగా చర్చిస్తామని కాంగ్రెస్ నాయకుడు ఉజ్వల్ రమణ్ సింగ్ వివరించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తుకు ఆప్ నిరాకరించడం వల్లనే విడిగా పోటీచేశామని కాంగ్రెస్ తెలిపింది.

## బీసీల లెక్కలు ఎప్పుడు
# సరి చేస్తారో చెప్పాలి

మొదటి పేజీ తరువాయి...

ప్రభుత్వ కులగణన సర్వే రిజర్వేషన్ల పూర్వాపరాలు, సమస్యలు, ఆందోళనకర అంశాలు, పరిష్కార మార్గాలు అంశంపై బుధవారం మేధోమధన సదస్సు నిర్వహించారు. –పీపుల్స్ కమిటీ ఆన్ క్యాస్ట్ సెన్సెస్ అల్ ఇండియా బ్యాక్ వర్డ్ క్లాసెస్ ఫెడరేషన్, తెలంగాణ బ్యాక్ వర్డ్ క్లాస్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సుకు తీన్మార్ మల్లన్న హాజరై ప్రసంగించారు. మనం ఇప్పటి వరకు కులగణనలోని లోపాలను సమాజం ముందు పెట్టినం ప్రభుత్వం చేసిన బీసీ లెక్కలు తప్పు అనడానికి అనేక విధాలుగా ప్రజల ముందు ఉంచామన్నారు. ప్రభుత్వం బీసీ లెక్కల తప్పిదాలను ఎప్పుడు సరిచేస్తదో చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీల ఆర్థిక పరమైన లెక్కలు కూడా బయటికి రావాలని.. 2 లక్షల 91 వేల కోట్ల బడ్జెట్‌లో బీసీలకు సగం రావాల్సిందేనన్నారు. ఉమ్మడి ఏపీ నుంచి కూడా బీసీలపై జరిగిన ఆర్థిక దోపిడి అంశాన్ని చర్చకు తీసుకోవాలని బీసీలకు జరిగిన అన్యాయన్ని అన్ని రంగాల్లో లెక్కలు తీస్కొని ప్రజలకు వివరించాలని కోరారు. బీసీలకు సీట్లు పార్టీలు వేసే బిచ్చమ్ అని, అదే రిజర్వేషన్స్ మాత్రం రాజ్యాంగం మనకు కల్పించిన హక్కు అని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీలనే గెలిపించాలి. ఆ దిశగా మనం ప్రణాళిక రచించాలి.. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మైండ్ బ్లాక్ అయ్యే రిజల్ట్స్ ఉండాలని బీసీలకు మల్లన్న పిలుపునిచ్చారు. బీసీల కోసం గొంతెత్తి నాకు పార్టీ నోటీసులు ఇస్తే.. ఈ సభ నాకు మద్దతుగా నిలిచిందని ధన్యవాదాలు తెలిపారు. బీసీ రిజర్వేషన్స్ సాధించడమే మా అందరి అంతిమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఇప్పుడున్నది గత తెలంగాణ కాదు ఎడ్డి తెలంగాణ కాదు, చైతన్యం ఉన్న తెలంగాణ.. బీసీలు చైత్యంతో ఉన్నారని అన్నారు. జిల్లా, గ్రామీణ ప్రాంతంలో బీసీలు చర్చ పెట్టాలని.. తీన్మార్ మల్లన్న టీంలో ఆధ్వర్యంలో కొన్ని గ్రామాల్లో జనాభా లెక్కలు తీస్తామని.. ఆ లెక్కలను గ్రామ పంచాయతీ దగ్గర అతికిస్తామని పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను పరామర్శించిన నేతలు



**సైనిక్ పురి, ఫిబ్రవరి 12 (నిఘా న్యూస్):** ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సోదరుడు బండారి వెంకటరెడ్డి సతీమణి బండారి పద్మ ఇటీవల కాలం చేయడంతో బుధవారం సైనిక్ పురిలోని వారి నివాసంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, సోదరుడు వెంకట్ రెడ్డి కుటుంబ సభ్యులని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముటాగోపాల్ టిఆర్ఎస్ నేతలు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## పోచమ్మ తల్లికి చలి బోనాల మొక్కులు



**ముస్తాబాద్, ఫిబ్రవరి 12 (నిఘా న్యూస్):** ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో విశ్వబ్రాహ్మణుల ఆధ్వర్యంలో బుధవారం మాఘ పౌర్ణమి సందర్భంగా గ్రామ దేవత "పోచమ్మ"తల్లికి భక్తిశ్రద్ధలతో చలి బోనాలు తీసి నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి కటాక్షంతో పాడిపంటలు బాగా పండాలని గ్రామ ప్రజలను చల్లగా చూడాలని ఆ తల్లికి తమ మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో పొనుగంటి సురేష్ బాబు, మెతుకు శ్రీనివాస్,మండోజు రాంప్రసాద్,మెతుకు పెంటాచారి, పొనుగంటి రాజేష్, పొనుగంటి శ్రీధర్, మండోజు సరిత, పొనుగంటి జ్యోతి, పొనుగంటి రమాదేవి, పొనుగంటి ప్రవలిక, మెతుకు లత,మెతుకు బానుదీప్తి, మారేపు బాలమని, మారేపు సరస్వతి,కల్వోజు సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## ఏ ఎస్పిని సన్మానించిన తాడిపత్రి బీసీ సంఘం నేతలు



**తాడిపత్రి, ఫిబ్రవరి 12 (నిఘా న్యూస్):** తాడిపత్రి పట్టణ పోలీస్ స్టేషన్ లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరిని తాడిపత్రి బీసీ సంఘం నాయకులు బుధవారం పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం బీసీ సంఘం నాయకులు టంగుటూరి వెంకటేశ్వర్లు, నాయి బ్రాహ్మణ సేవసంఘం పట్టణ అధ్యక్షుడు బి.రామకృష్ణ, యు. చిన్న వెంకట సుబ్బయ్య, నబి రసూల్, హుస్సేన్ పీరా, గౌరవ అధ్యక్షులు బ్రహ్మయ్య ఆచారి, మద్దిలేటి, సోషల్ మీడియా రజాక్, దస్తగిరి, మస్తాన్, ఆనందరావు, బాబా ఫక్రుద్దీన్, అందరూ కలిసి ఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరికి శుభాకాంక్షలు తెలియజేశారు.


## విద్యార్థుల్లో ఒత్తిడి నివారణకు సూచనలు

### పొగాకు నార్కోటిక్ డ్రగ్స్ పై అగవగాన సదస్సు



**వలిగొండ, ఫిబ్రవరి 12 (నిఘా న్యూస్):** వలిగొండ మండలం అరూరు జిల్లా పరిషత్ హై స్కూల్ లో విద్యార్థులకు "పొగాకు, నార్కోటిక్ డ్రగ్స్" పై అవగాహన కల్పించారు. పరీక్షల సమయంలో ఒత్తిడి నిర్వహణ గురించి జిల్లా ఎన్ సి డి ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుమన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. విద్యార్థులకు పొగాకు డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాల గురించి తెలియజేశారు. స్కూల్ ను పొగాకు రహిత సంస్థగా ప్రకటించి ప్రధానోపాధ్యాయుల కి సర్టిఫికెట్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ప్రసిద్ధ్, హెచ్ ఇ ఓ లు ఇస్తారి, ప్రవీణ్, రమేష్, మరియమ్మ, శోభ, ఆశాలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం




**చిలుకానగర్, ఫిబ్రవరి 12 (నిఘా న్యూస్):** సమ్మర్ యాక్షన్ ప్లాన్ పనుల నిమిత్తం ఈనెల 13వ తేదీ గురువారం ఉదయం 11:30 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు హేమ నగర్ ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు చిలుకానగర్ విద్యుత్ శాఖ ఏఈ వినయ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆ సమయంలో న్యూ భవాని నగర్, మల్లయ్య నగర్, వాసవి నగర్, సప్తగిరి కాలనీ, రెడ్డి కాలనీ, తిరుమల మెడోస్, హేమ నగర్ కాలనీలలో విద్యుత్ సరఫరా ఉండదని వివరించారు.అలాగే మధ్యాహ్నం మూడు గంటల నుంచి ఐదు గంటల వరకు దేవేందర్ నగర్ ఫిగర్ పరిధిలోని దేవేందర్ నగర్ కాలనీ, అంబేద్కర్ నగర్ కాలనీ, గౌతమి నగర్ కాలనీ, రాజీవ్ నగర్ కాలనీ, కమలానగర్, ఇంద్రానగర్, జ్యోతి నగర్, వీరారెడ్డి కాలనీ, అన్నపూర్ణ కాలనీ గణేష్ నగర్ కాలనీలలో సరఫరా నిలిపివేయడం జరుగుతుందని వివరించారు. విద్యుత్ వినియోగదారులు వ్యాపారస్తులు తమతో తమ సిబ్బందితో సహకరించాలని ఏఈ వినయ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# ప్రజా వ్యతిరేక పాలనపై తిరుగుబాటు తప్పదు

### మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**చిట్యాల, ఫిబ్రవరి 12 (నిఘా న్యూస్):** నల్లగొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రంపల్లీ గ్రామంలో ప్రెస్ మీట్ నిర్వహించిన నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య. పథకాల పేరిట ఇన్నాళ్లు మీరు చేసిన హడావుడి స్థానిక సంస్థల ఎన్నికల కోసం చేసిన గారడీ నేనా పేదలకు రేషన్ కార్డులు, ఇతర సంక్షేమ పథకాలు అందించాలనే ఆలోచన కంటే, కోతలు పెట్టి ఎలా అందకుండా చేయలన్న దానిపైనే మీ ప్రభుత్వ దృష్టి ఉంది. దరఖాస్తుల పేరిట దగా చేయడం తప్ప, 14 నెలల పాలనలో మీరు చేసిందేముంది. దరఖాస్తుల పేరిట కాలం వెళ్లదీయడం మానేసి, పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేయండి. ఇచ్చిన మాట ప్రకారం రేషన్ కార్డులు, ఇండ్లు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా పథకాలను అమలు చేసి, నిరుపేదలకు, రైతులకు బాసటగా నిలవండి. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో స్పష్టత లేదు. ప్రజలను మభ్య పెట్టుకుంటూ కాలం గడుపుతున్నారు తప్ప, ప్రజా పాలనలో ప్రజలకు చేకూరింది ఏమీ లేదు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాల్సిందే కామారెడ్డి డిక్లరేషన్ను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసి హామీ నిలబెట్టుకోవాలి. రిజర్వేషన్ పై తీర్మానం కాదు చట్టబద్ధత కల్పించాలి. కాంగ్రెస్ పాలనలోనే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు అణచివేయబడ్డారు. తప్పుడు సర్వేతో మోసం చేసే కుట్రలు చేస్తున్న కాంగ్రెస్ కాంగ్రెస్ కు బీసీల పట్ల చిత్తశుద్ధి లేదు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసే వరకు కాంగ్రెస్ పార్టీని ప్రశ్నిస్తాం, నిలదీస్తాం, తప్పులు ఒప్పుకొని, ప్రజలకు క్షమాపణ చెప్పి కులగణన మళ్లీ చేయాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు అమలు చేయాలన్నారు. లేకపోతే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

# వాట్సాప్ పోస్టులపై నిరంతరం నిఘా

### జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట, ఫిబ్రవరి 12 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా పరిధిలో సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు, దుష్ప్రచారం, ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధమైన పోస్టులు పెట్టేవారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ రాజకీయంగాను, కుల, మత, ప్రాంతీయంగాను ప్రజల భద్రతకు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించేవిగా ఉన్న వాటిని సామాజిక మాధ్యమాలలో షేర్ చేసిన చట్టప్రకారం తీవ్రమైన చర్యలు ఉంటాయని తెలిపారు. సామాజిక మాధ్యమాలు అయిన ఇన్స్టాగ్రామ్, వాట్సప్ గ్రూపులలో ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా, ఒక వర్గానికి కించపరిచే విధంగా ఉన్న, తమకు తెలియని వీడియోలు, ఫోటోలు పోస్టులు చేసిన, వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేసిన ఆ గ్రూపు అడ్మిన్ నీ బాధ్యుడిగా చేస్తూ, ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసులు నమోదు చేయబడుతాయని తెలిపారు. సామాజిక మధ్యమాలను మంచి పనులకు తప్ప వేరే రకంగా వినియోగించే వాళ్లపైన ప్రత్యేకంగా నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఈ తరహా కార్యకలాపాలకు పాల్పడే వారిని అనుక్షణం పోలీసులు గమనిస్తూ ఉండాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది కావున ఈ తరహా నేరలకు పాల్పడే వారిని వెంటనే పట్టుకొని అట్టి వారిపై కేసులు నమోదు చేయాలని పోలీసులకు సూచించారు. పోలీసులు నిరంతరం 24/7 పరిశీలిస్తుంటారని తెలిపారు. సోషల్ మీడియాలో ఎవరైనా పోస్టులు చేసిన, ఫార్వర్డ్ చేసిన జాగ్రత్తగా గమనించి చేయాలని ఎస్పీ సూచించారు.

### కరకుదురులో..

# దుర్గాదేవి గుడి మండప నిర్మాణానికి ఏడు లక్షల విరాళం



**పెదపూడి, ఫిబ్రవరి 12 (నిఘా న్యూస్):** కాకినాడ జిల్లా అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలం కరకుదురు గ్రామంలో దుర్గాదేవి గుడిలో మొదటి అంతస్తు మండపానికి గ్రామ పెద్దలు శంకుస్థాపన గావించారు. ఈ మండపం నిర్మాణానికి కరకుదురు గ్రామానికి చెందిన మరెడ్డి సత్తిరాజు, అన్నవరం దంపతుల కుమారుడు కోడలు మరెడ్డి వీర్రాజు తేజస్విని దంపతులు ఏడు లక్షల 30వేల రూపాయలు విరాళంగా ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సింగినీడి దత్తుడు, వుండ్రు సత్యనారాయణ, పాఠంశెట్టి కాశీరాణి మాట్లాడుతూ కరకుదురు గ్రామంలో దుర్గాదేవి వెలసినప్పుడు నుంచి గ్రామం అభివృద్ధి చెందుతూ ఉందని, దుర్గాదేవి గుడి మొదటి అంతస్తు మండపముగా నిర్మించడానికి కమిటీ నిర్ణయం తీసుకోవడంతో మరెడ్డి వీర్రాజు తేజస్విని దంపతులు దుర్గాదేవి గుడి మండపం మొదటి అంతస్తు నిర్మాణానికి 7 లక్షల 30 వేల రూపాయలు ఇవ్వడం జరిగిందన్నారు. ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఉండే సహృదయులు కన్నతల్లి కన్న ఊరుకి ఎంత చేసిన రుణం తీర్చుకో లేమనే ఉద్దేశంతో గ్రామానికి చెందిన మరెడ్డి వీర్రాజు వారి కుటుంబ సభ్యులు కలిసి వారితండ్రి మరెడ్డి సత్తిరాజు జ్ఞాపకార్థం దుర్గాదేవి కి కళ్యాణ మండపం నిర్మించడం జరుగుతుందన్నారు. యువత ఊరును మర్చిపోకుండా మరెడ్డి వీర్రాజు బాటలో నడవాలని గ్రామానికి మంచి చేయాలని కోరుకున్నారు. ఆ దుర్గాదేవి ఆశీస్సులు రకుటుంబ సభ్యులకు ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ తోటకూర శ్రీను, మాజీ సర్పంచ్ సింగినీడి దత్తుడు, వుండ్రు సత్యనారాయణ, పాఠంశెట్టి కాశీరాణి, పాఠం శెట్టి శ్రీనివాసు, ఎండ్రు వీర్రాజు చౌదరి, సాన రాంబాబు, కరెడ్ల వెంకన్న బాబు, పాఠం శెట్టి త్రిమూర్తులు, పాఠం శెట్టి వెంకటేష్, వుండ్రు విష్ణుమూర్తి, సాన వీర వెంకట సత్యనారాయణ, తోటకూర వెంకన్న, సానా సతీష్,మరెడ్డి వీర్రాజు వారి మిత్రబృందం, ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కామర్స్ విద్యార్థులకు జిఎస్టి పై సదస్సు



**ఉప్పల్, ఫిబ్రవరి 12 (నిఘా న్యూస్):** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం కామర్స్ విభాగం తరపున "థిమరీ అండ్ ప్రాక్టీస్ ఆఫ్ జి.ఎస్.టి" టాలీ ఇ.ఆర్.పి.9 పై కార్యశాలని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు జీఎస్టీ బి టాలీ కోర్సు నేర్చుకున్న తర్వాత కంపెనీలలో మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా నల్గొండ లోని రెసిడెన్సియల్ మహిళా డిగ్రీ కళాశాలకి చెందిన ఎన్. అపర్ణ విచ్చేసి విద్యార్థులకు జీఎస్టీ గూర్చి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో జిఎస్టి పై నేర్పించడం జరిగినది. విస్తృత ఉపన్యాసం చేశారు. జిఎస్టి రకాలు, ఉపయోగాలు, ఇన్ పుట్ టాక్స్ క్రెడిట్ ప్రభావం, టాలీ ఇ.ఆర్.పి సాఫ్ట్ వేర్ లో జిఎస్టి నమోదును గురించి వివరించారు. వాణిజ్యశాస్త్ర విభాగం అధిపతి డా. చిందం. సత్యనారాయణ, మాట్లాడుతూ జి.ఎస్.టి జూలై 2017 నుండి అమలులోకి వచ్చిందన్నారు. ఈ సబ్జెక్టుపై పట్టుసాధించాలని విద్యారులను కోరారు. తదనందరం ముఖ్య అతిథి ఎన్ అపర్ణను ప్రిన్సిపాల్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవికుమార్, అకాడమిక్ కో-ఆర్డినేటర్ కె.గీత, డా.వి.చంద్రకళ, అధ్యాపకులు డా.ఎన్.రాజశ్రీ, డా.జి.తిరుపతయ్య, జె.విశ్వనాథ్ కుమార్, పి.విజయ్ కుమార్, డా.వి.శ్రీనివాసరావు, డా.ఆర్ చంద్రసాగర్, పి.వెంకటేశ్వర్లు, జి.శ్రీదేవి, మమత, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో శుద్ధ పౌర్ణమి సందర్భంగా త్రిశూల స్నానం



**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 12 (నిఘా న్యూస్):** దక్షిణ కైలాసం శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం ఆలయంలో మాఘ శుద్ధ పౌర్ణమి సందర్భంగా త్రిశూల స్నానం నిర్వహించారు. ఆలయ అలంకార మండపం వద్ద గణపతి శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యస్వామిని శ్రీకాళహస్తీశ్వరుడు తల్లి జ్ఞానప్రసూనాంబ చండికేసురుడు ఆలయ అలంకార మండప వద్ద ఉత్సవ మూర్తులను సుందరంగా వివిధ రకాల పుష్పాలతో ఆభరణాలతో అలంకరించారు. ఆలయం నుంచి ఊరేగింపుగా స్వర్ణముఖి నది ఒడ్డున కొలువు తీర్చి కలస్థాపన గణపతి పూజ పుణ్యావచనము కలశానికి త్రిశూలానికి పుష్పాలతో పూజలు చేసిన వేద పండితులు. 12 సంవత్సరాలకు వచ్చే పుష్కరిణి శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో స్వర్ణముఖి నదిలో ప్రతి ఏడాది పుష్కరిణి వస్తుంది. ఆలయ అర్చకులు పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం స్వర్ణముఖి నదిలో త్రిశూలస్నానం చేయించారు. ఆపై దీప ధూప నైవేద్యం అఖండ దీపారాధన కుంభహారతి, కర్పూర హారతి స్వామి అమ్మవార్లకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర ఈవో బాపిరెడ్డి భక్తులు పాల్గొన్నారు.

## త్వరలో చిలుకా నగర్ చౌరస్తా సుందరీకరణ

### చిలుకా నగర్ కార్పొరేటర్ బన్నాల



**చిలుకా నగర్, ఫిబ్రవరి 12 (నిఘా న్యూస్):** చిల్కానగర్ డివిజన్లోని చిలుకానగర్ చౌరస్తాలో స్వామి వివేకానంద విగ్రహానికి పెయింటింగ్, కూలిపోయిన ప్రహరీ గోడ, నూతన గేట్, మెట్ల నిర్మాణ పనులను జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత అధికారులతో కలిసి పర్యవేక్షించారు. వివేకానంద యువక్ సంఘం అధ్యక్షులు ఈరేలి రవీందర్ రెడ్డి, కమిటీ సభ్యుల అభ్యర్థన మేరకు జిహెచ్ఎంసి నుండి 95 వేల రూపాయల వ్యయంతో యుద్ధ ప్రాతిపదికన పనులు చేయించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీతకు వివేకానంద యువక సంఘ అధ్యక్షులు రవీందర్ రెడ్డి కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డిఈ.వినెల్ గౌడ్, ఏఈ వినీత్ రావు, నాయకులు ఏదుల్లా కొండల్ రెడ్డి, అశోక్ చారి, సుందర్, చిలువేరు సత్యనారాయణ, ప్రసాద్ చారి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయి

### టీయూఎఫ్ఐడిసి చైర్మెన్ చల్లా నరసింహారెడ్డి



**బాలాపూర్, ఫిబ్రవరి 12 (నిఘా న్యూస్):** క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని టియుఎఫ్ ఐడిసి చైర్మన్ చల్లా నరసింహారెడ్డి అన్నారు. బుదవారం కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి హర్షలత ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గం అల్మాస్గూడ ఏవైఆర్ క్రికెట్ మైదానంలో నిర్వహించిన తెలంగాణ ఇంటర్ స్కూల్స్ స్పోర్ట్స్ ఛాంపియన్ పోటీలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతోపాటు విద్యార్థులు క్రీడల్లో కూడా రాణించాలని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రీడలకు పెద్దపీట వేస్తుందన్నారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలో తమ సత్తా చాటాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం క్రీడాకారులకు జెర్సీలను అందజేశారు.

## టి యు జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సంగిశెట్టి క్రిస్టఫర్



**భువనగిరి, ఫిబ్రవరి 12 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటాలు చేసి వందలాది బైండోవర్ కేసులో 29 రోజులు జైలు జీవితం గడిపారు. తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీలో అంచలంచలుగా పనిచేస్తూ మంగళవారం రాష్ట్ర కమిటీ అధ్యక్షులు సుల్తానా, సెక్రటరీ అండ్ జనరల్ ప్రపుల్ రాంరెడ్డి చంద్రన్న ప్రసాద్ సమీక్ష సమావేశం నిర్వహించి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియామకం చేయడం జరిగింది. ఈ నియామకం పట్ల సంగిశెట్టి క్రిస్టఫర్ హర్ష వ్యక్తం చేస్తూ నా మీద నమ్మకంతో అతి పెద్ద బాధ్యత అప్పగించినందున తెలంగాణ ఉద్యమకారులకు రావలసిన హక్కుల కోసం ఇటు ఉద్యమకాలను కలుపుకుంటూ అటు ప్రభుత్వంతో మధ్యవర్తిగా హక్కుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు కోసం పనిచేస్తానని అలాగే ప్రభుత్వం కూడా ఝార?ండ్ రాష్ట్రంలో అమలు చేస్తున్నట్లుగానే మన రాష్ట్రంలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను 25 వేల రూపాయల పెన్షన్ 250 గజాల ఇంటి స్థలం ఇచ్చి ఆదుకోవాలని ఆయన అన్నారు.

## మృతుల కుటుంబానికి ఆర్థిక సాయం



**వలిగొండ, ఫిబ్రవరి 12 (నిఘా న్యూస్):** వలిగొండ మండలం అరూరు గ్రామంలో ఇటీవల అనారోగ్య కారణాల వల్ల సుంకిశాల పరమేశ్, అతని తండ్రి సుంకిశాల యాదయ్య మరణించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తు 25 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంత రెడ్డి అందజేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు 35 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వలిగొండ జడ్పిటిసి వాకిటి పద్మ అనంత రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ, మాజీ ఉప సర్పంచ్ సుక్క ముత్యాలు, మత్స్యగిరి గుట్ట డైరెక్టర్ కోడితల కరుణాకర్,యాదవ సంఘం అధ్యక్షుడు కసిరబోయిన లింగయ్య, దమెర అంజయ్య, జకిడి మలరెడ్డి, సాయి రెడ్డి, బుర్ర శీను,బుర్ర శ్రీశైలం, రెబస్ సత్తయ్య, మర్రి ముత్యాలు, చెమయ్య, చంద్రయ్య వేముల ఎటయ్య, కసిరబోయిన నరసింహ, కోలురి రామచంద్రం, కోలురి వినోద్, సిహెచ్ సీను, వేముల రమేష్, ఎర్ర సాయి,మాటురి మెగులయ, రెబస్ నరేష్, ఐలపాక స్వామి, కోపుల దాసు, నల్ల సత్తయ్య, జినుకల మల్లేష్, బండ లింగస్వామి,జకిడి శీను, భోగారం కిష్టయ్య, నరాల మాలయ్య, సుల్తాను, షరీఫ్,జినుకల బాల నరసింహ, వేముల నరసింహ, పోలపాక బుర్ర శ్రీకర్, సుంకిశాల వెంకటేష్,నరసింహ, పోలపాక కూమర్, వి.సాయిలు బి.అంజయ్య కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ప్రమాద భీమా చెక్కు పంపిణీ



**ముస్తాబాద్, ఫిబ్రవరి 12 (నిఘా న్యూస్):** ముస్తాబాద్ మండలం అవునూర్ గ్రామంలో బత్తుల మల్లయ్య గత సంవత్సరం రోడ్డు ప్రమాదంలో మరణించారు. అతనికి బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉండటం వలన నామినిగా మల్లయ్య కుమారుడు బత్తుల నాగేష్ కు పార్టీ మండల అధ్యక్షుడు భోంపెల్లి సురేందర్ రావు ఆధ్వర్యంలో పార్టీ గ్రామశాఖ నాయకుల సమక్షంలో వారి ఇంటికి వెళ్లి రెండు లక్షల చెక్కు అందజేశారు. ప్రతి ఒక్క సభ్యునికి ఏ ఆపద వచ్చిన పార్టీ అండగా ఉంటుందని నాయకులు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు పొన్నాల పద్మ రెడ్డి, సీనియర్ నాయకులు కనమెని పద్మ రెడ్డి, నక్కదాసరి రవి, ఫ్యాక్స్ డైరెక్టర్ సతీష్ చందర్ రావు, రామలక్ష్మణ పల్లి మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి, నాయకులు మల్లారెడ్డి,రవి, మల్లారెడ్డి,యాదగిరి,చందు, బిక్షపతి, భాస్కర్, దేవదాసు, చంద్రయ్య, నర్సింలు,నజీర్, శ్రవణ్, సోషల్ మీడియా వారియర్స్ విశ్వనాథం పరిధిపేట వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాచారం చేరుకున్న మృత దేహాలకు నేతల నివాళులు



**నాచారం, ఫిబ్రవరి 12 (నిఘా న్యూస్):** మధ్యప్రదేశ్ జబల్ పూర్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో నాచారం చెందిన ఏడుగురి మృతి పట్ల స్థానిక శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నాచారం డివిజన్ కార్తికేయ నగర్ లో విషాద ఛాయలు చోటుచేసుకుంది. తీర్థయాత్రలకు వెళ్లి ఇలా రోడ్డు ప్రమాదంలో చనిపోవడం కుటుంబ సభ్యులకు తీరని లోటు అన్నారు. మృతదేహాలు మధ్యప్రదేశ్ నుండి తెలంగాణ రావడానికి సుమారుగా 40 గంటలు సమయం తర్వాత మృతదేహాలు స్వగ్రాహానికి నాచారం కు చేరాయి నలుగురు వ్యక్తులు కార్తికేయ నగర్ నివాసకులు మరొకరు రాఘవేంద్ర నగర్, తార్నాక, ఎర్రగుంట, నివాస్యులు. సురకంటి మల్లారెడ్డి,రాంపల్లి రవి కుమార్, బోరం పేట సంతోష్, కల్యాకరి రాజు, శశి కాంత్ మృత దేహాలకు స్థానికులు, నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## శ్రీలక్ష్మి ఫంక్షన్ హాల్ ను ప్రారంభించిన కార్పొరేటర్ శ్రీదేవి



**సైనిక్ పురి, ఫిబ్రవరి 12 (నిఘా న్యూస్):** డాక్టర్.ఏ.ఎస్.రావు నగర్ డివిజన్ శ్రీ నగర్ కాలనీ ప్రెసిడెంట్ చిందం బాల నరసింహ వంశరాజ్,ఆహ్వాన మేరకు ఉప్పల్ కాంగ్రెస్ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతుశ్రీదేవి యాదవ్ బుధవారం నూతన శ్రీ లక్ష్మి బ్యాంకేట్ హాల్ ను ప్రారంభించారు. అనంతరం వారిని శాలువాతో సత్కరించిన చిందం బాల నరసింహ శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో బొజ్జ రాఘవరెడ్డి,రేగళ్ల సతీష్ రెడ్డి, కరిపే ప్రవీణ్,పాకాల రాజు, అల్లూరయ్య, శ్రీకాంత్ రెడ్డి,పోచయ్య గౌడ్,పెద్ది నాగరాజు,మల్లేష్ వంశరాజ్,శంకర్ వంశరాజ్,విట్టల్ నాయక్,అజీజ్,పూర్ణ యాదవ్, పెంటరెడ్డి,నరసింహ,రాజేష్, రాజు అతిధి,మాడ వెంకట్ రెడ్డి,యాకయ్య,వివిధ నాయకులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ సభ్యత్వ నమోదు ప్రారంభం

### హాజరైన జిల్లా సిపిఐ కార్యదర్శి డి.జి సాయిలు గౌడ్



**మేడిపల్లి, ఫిబ్రవరి 12 (నిఘా న్యూస్):** మేడిపల్లి మండలం పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భగత్ సింగ్ నగర్ కాలనీలో సిపిఐ పార్టీ 2025 సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమమును సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యదర్శి డి.జి సాయిల్ గౌడ్, జిల్లా సహాయ కార్యదర్శిలు జి.దామోదర్ రెడ్డి, ఉమా మహేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 100 వసంతాలు జరుపుకోవడం భారతదేశంలోనే మొట్టమొదటి పార్టీని అని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ ముఖ్యంగా కార్మికులకు, కర్షకులకు బడుగు బలహీన వర్గాల కోసం 100 సంవత్సరాల నుంచి పోరాటాలు చేస్తూ శ్రామికుల కోసం కర్షకుల కోసం వారి హక్కుల కోసం పోరాడుతూ 100 వసంతాలు పూర్తి చేసుకోవడం జరిగిందని అన్నారు. రానున్న రోజుల్లో ఇంకా భారతదేశంలో ఉన్న అన్ని వర్గాల కోసం వారి హక్కుల కోసం పోరాటాలు నిరంతరం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యురాలు జె.లక్ష్మి, మేడిపల్లి మండల కౌన్సిల్ సభ్యులు వి.బి.బాలరాజ్, కే.ప్రమీల. సిహెచ్.మాధవి. కే.మహాలక్ష్మి, బి.ఐలయ్య, బాపరాజు, ఇస్తారి, సోమరాజు, బొందయ్య, ఉప్పలయ్య, మహేశ్వరి, జ్యోతి, నీలిమ, అండాలు, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ అభ్యర్థి పులి సరోత్తంరెడ్డిని గెలిపించాలి

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం



**ఇల్లందు, ఫిబ్రవరి 12 (నిఘా న్యూస్):** ఇల్లందు పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణమండపంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా బీజేపీ అభ్యర్థి పులి సరోత్తంరెడ్డి విజయం కోసం, నియోజక వర్గ కన్వీనర్ బోడ పూన్యా నాయక్ ఆధ్వర్యంలో ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా ఇంచార్జ్ రాష్ట్ర నాయకులు ఎడ్ల అశోక్ రెడ్డి నియోజక వర్గ ఇంచార్జ్ జిల్లా సీనియర్ నాయకులు జీవీకే మనోహర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో ఉపాధ్యాయ సమస్యల పట్ల అవగాహన ఉన్నవారు. మాజీ ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర నాయకులుగా, ఉపాధ్యాయులకు ఎప్పుడూ అందుబాటులో ఉండే పులి సరోత్తం విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తపరిచారు. 10 నెలల్లోనే అన్నివర్గాల ప్రజల వ్యతిరేకత పొందిన కాంగ్రెస్ పాలన పట్ల ఉపాధ్యాయ వర్గాల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. ఎన్నికల హామీల్లో పి ఆర్ సి అమలు వాగ్దానాన్ని అమలు చేయకపోవడం వల్ల ఉపాధ్యాయులు పులి సరోత్తం రెడ్డినే గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జి.రామచంద్ర నాయక్, రాష్ట్ర ఓబీసీ కార్యవర్గ సభ్యులు మావునూరి మాధవ్,జిల్లా అధికార ప్రతినిధి దోమల మహేశ్వర్,రాష్ట్ర గిరిజన మోర్చ అధికార ప్రతినిధి భూక్యా శ్రీను నాయక్, కామెపల్లి మండల అధ్యక్షులు రామారావు, టేకులపల్లి మండల అధ్యక్షులు - తెజావత్ శంబు, ఇల్లందు రూరల్ అధ్యక్షులు - జర్పుల రాంచంద్రు, గార్ల మండల అధ్యక్షులు - శివ కృష్ణ, బయ్యారం మండల అధ్యక్షులు - నాయిని శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి రేవల్ల నాగరాజు, పట్టణ ఉపాధ్యక్షులు శివకుమార్ ఖండేల్ వాల్, సీనియర్ నాయకులు చిక్క వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ ఇప్పుడు పోటీ చేస్తే డిపాజిట్ కూడా రాదు



- కేకే మహేందర్ రెడ్డిని విమర్శిస్తే ఊరుకునేది లేదు
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి

**ముస్తాబాద్, ఫిబ్రవరి 12 (నిఘా న్యూస్):** ముస్తాబాద్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిరిసిల్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కేటీఆర్ ఎక్కడో సభలు పెట్టి మాట్లాడడం కాదు నియోజకవర్గానికి మీరు ఇచ్చిన హామీలు ఎన్ని, నెరవేర్చినవి ఎన్ని అని ప్రశ్నించారు. జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సిరిసిల్ల ప్రజలను మభ్యపెట్టి గెలిచింది మీరు కాదా, వారానికి రెండు రోజులు ఇక్కడే ఉంటా దయచేసి నన్ను గెలిపించండి అంటూ ఓట్లు దండుకొని గెలిచింది వాస్తవం కాదా అని విమర్శించారు. గత పది సంవత్సరాలలో అధికారాన్ని అడ్డం పెట్టుకొని దర్జాగా కబ్జాలు చేసి ప్రభుత్వ భూములు లాక్కున్నది ఎవరు అంటూ ధ్వజమెత్తారు. నిజమైన ప్రజాపాలన అందిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి అని పేర్కొన్నారు. ఇప్పుడు కేటీఆర్ రాజీనామా చేసి పోటీ చేస్తే 50 వేల ఓట్లు కూడా రావన్నారు. బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, కె కె మహేందర్ రెడ్డిని విమర్శిస్తే ఊరుకోమని హెచ్చరించారు. వారంలో మూడు రోజులు నియోజకవర్గంలో ఉంటూ నియోజకవర్గ ప్రజల సమస్యలను వింటూ ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారానికి అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తున్న మంచి మనసున్న మహారాజు మా కె.కె.మహేందరన్న అని కొనియాడారు. నీ స్థాయికి తగ్గట్టుగా మాట్లాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గజ్జల రాజు జిల్లా నాయకులు మండల నాయకులు వివిధ గ్రామశాఖ అధ్యక్షులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులుగా రవీందర్ గుప్తా



**తూప్రాన్, ఫిబ్రవరి 12 (నిఘా న్యూస్):** ఆర్యవైశ్య మహాసభ మెదక్ జిల్లా అధ్యక్షులుగా తూప్రాన్ మున్సిపల్ 6వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ లయన్ పల్లెర్ల రవీందర్ గుప్తాను నియమిస్తూ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు బుధవారం రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 9వ తేదీన పల్లెర్ల రవీందర్ గుప్తా తన నామినేషన్ దాఖలు చేయగా పోటీలో ఉండడానికి ఎవరు ముందుకు రాక పోవడంతో సింగిల్ నామినేషన్ పత్రాలను పరిశీలించి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి రేణికుంట్ల గణేష్ గుప్త, కోశాధికారి కొండ్లె మల్లిఖార్జున్ లు మాట్లాడుతూ తూప్రాన్ ఆర్యవైశ్య నాయకుడు లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త సమాజ అభివృద్ధికి, ఆర్యవైశ్యల అభ్యున్నతికి కృషి చేసి ఆర్యవైశ్య మహాసభ ఖ్యాతిని పెంచాలని సూచించారు. అనంతరం మెదక్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త మాట్లాడుతూ మెదక్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ గుప్త, గౌరిష్ గుప్త అలాగే తన ఎన్నికకు అన్నివిధాల సహాయ సహకారాలు అందించిన మెదక్ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ చంద్రపాల్ గుప్త, మార్గదర్శకులు శివనంది నారాయణ, మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ గుప్త, మెదక్ జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు వట్యార్ వీరేశం గుప్త, మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు చేగుంట రాజు గుప్త, కాళ్యాకల్ మాధంశెట్టి వెంకటేష్ గుప్త, పల్లేర్ల బాలేశ్ గుప్త, కోవూరి శ్రీనివాస్ గుప్తాకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో మెదక్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా నియమించి నందుకు పదవికి న్యాయం చేకూరుస్తానని తెలిపారు. అందరి నమ్మకాన్ని వమ్ము చేయకుండా, సామాన్యులకు సైతం సేవా కార్యక్రమాలు అందేలా కృషి చేస్తానని ప్రకటించారు. తన సహచర ఆర్యవైశ్యుల అభ్యున్నతికి పాటుపడుతూ ఎక్కడైతే తన అవసరం సహకారం ఉందో గుర్తించి అక్కడ ఖచ్చితంగా ముందుండి వాసవిమాత దీవెనలతో సేవ చేస్తానని తెలిపారు.

# ఇంజినీరింగ్ కళాశాలలో ఐటి పార్క్ ప్రారంభం





- సైబర్ సెక్యూరిటీపై అవగాహన ఉన్నప్పుడే దాడులను ఎదురుకోగలం
- తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్, ప్రొ.బాలకిష్ట రెడ్డి, వింగ్ కమాండర్ గరిగిపాటి

**మేడ్చల్, ఫిబ్రవరి 12 (నిఘా న్యూస్):** గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో సైబర్ స్పేస్‌ను భద్రపరచడం నేటి డిజిటల్ ప్రపంచానికి ఒక సవాలు పై సెమినారును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్, జెఎన్టీయూహెచ్ ఇంచార్జి వైస్ ఛాన్సలర్ ప్రొ.వి.బాలకిష్ట రెడ్డి, వింగ్ కమాండర్ గరిగిపాటి శ్రీనివాసు, మహీంద్రా విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ బంగారు లక్ష్మీ విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైబర్ దాడులను మనం సమర్థవంతంగా ఎదుర్కోవాలని అందుకు తగ్గ కనీస అవగాహన మనకు ఉండాలని, మనకు ఉన్న జ్ఞానాన్ని ఇతరులకు పంచాలని తద్వారా సైబర్ దాడులను ఎదురుకోగలమని తెలిపారు. అనంతరం బాలకిష్టారెడ్డి నూతనంగా నిర్మించిన ఐటి పార్క్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల సీడీసీ డీన్ లావణ్య కెరీర్ అభివృద్ధి కేంద్రం ఆవశ్యకతను అందువల్ల విద్యార్థుల్లో ప్రతిభ ను వెలికి తెసేలా ఈ కేంద్రం మరింత ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా బాలకిష్టా రెడ్డి విద్యార్థులతో మాట్లాడుతూ కొన్ని ప్రశ్నలు వేయగా వాటికి విద్యార్థులు సరైన సమాధానాలు చెప్పడంతో తమ సంతృప్తిని వ్యక్తం చేశారు. అదే సమయంలో అధ్యాపకులతో మాట్లాడుతూ తమకు, ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా, తమని సంప్రదించవచ్చని తెలిపారు. అనంతరం వింగ్ కమాండర్ గరిగిపాటి శ్రీనివాసు మాట్లాడుతూ సాధారణ ప్రజలు వాడే వినియోగ పరికరాలు చెరవాణులు, కంప్యూటర్లు, లాప్టాప్లు, స్మార్ట్ గడియారాలు కూడా సైబరు నేరగాళ్ల లక్ష్యాలు అవుతాయి. వీటిని ఆధీనంలోకి తీసుకోవడమ వల్ల నేరుగా పెద్ద ఆర్థిక లాభం లాభించక పోయినా, వ్యక్తిగత సమాచారం సంపాదించడం వంటివి చేయవచ్చు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జె.నర్సింహారెడ్డి, కార్యదర్శి జె.త్రిశూల్ రెడ్డి, కోశాధికారి త్రిలోక్ రెడ్డి, డైరెక్టర్ డా.ఏ.మోహన్, ప్రిన్సిపాల్ డా. ఆర్. లోకనాథం, ఎస్.ఎ.సి.కన్వీనర్ కె.పురుషోత్తం ప్రసాద్,కార్యక్రమ సమన్వయకర్తలు డా.దిలీప్ రెడ్డి, లక్ష్మి, శ్రీనివాస్, రేవతి, సౌమ్య, మెకానికల్ విభాగాధిపతి అశోక్ కుమార్, ఎంబీఏ విభాగాధిపతి నాగరాజు,సివిల్ విభాగాధిపతి వెంకటేశ్, వరప్రసాద్, గోపాల్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మల్క కొమురయ్యను ఎమ్మెల్సీగా గెలిపించుకుందాం

### బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు చిత్తరంజన్ రెడ్డి



**తూప్రాన్, జనవరి 12 (నిఘా న్యూస్):** విద్యారంగంలో మార్పుకోసం జరగబోయే టీచర్స్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా మల్క కొమురయ్యని గెలిపించాలని తూప్రాన్ లో ఉపాధ్యాయులతో బీజేవైఎం నాయకులు సమావేశం ఏర్పాటు చేశారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కలగాలంటే జరగబోయే కరీంనగర్, నిజాంబాద్, మెదక్, అదిలాబాద్ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధ్యాపకులు మొదటి ప్రాధాన్యత ఓటును బిజెపికి వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి సభ్యులు బండారు దుర్గారావు యాదవ్, గజ్వేల్ అసెంబ్లీ ఇంచార్జ్ సాయిబాబా, తూప్రాన్ మున్సిపల్ అధ్యక్షులు భూమన్నగారి జానకిరామ్ గౌడ్, వెంకట్ గౌడ్, నరేష్ గౌడ్, నరేందర్ చారి, తదితరులు పాల్గొన్నారు.

## కుంభమేళాకు వెళ్తూ.. మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగింత




**సికింద్రాబాద్, ఫిబ్రవరి 12 (నిఘా న్యూస్):** మధ్య ప్రదేశ్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన కుంభమేళా యాత్రికుల మృతదేహాలు గాంధీ ఆసుపత్రికి చేరుకున్నాయి. ఉప్పల్, సైఫాబాద్ తహశీల్దార్లు వాణి రెడ్డి, మలక్ పేట్ డిప్యూటీ డీఎంహెచ్ బిర్జిస్ మున్నీసా, డిహెచ్ఎంఓ, అధికారుల ఆధ్వర్యంలో మృతుల కుటుంబ సభ్యులకు ఏడు డెడ్ బాడీలను అప్పగించారు. మాజీ ఎంపీ వీ.హనుమంతరావు గాంధీకి చేరుకొని మృతుల కుటుంబాలను పరామర్శించారు. వారికి ప్రభుత్వం ఎక్స్గ్రేషియా చెల్లించాలని కోరారు. ప్రభుత్వ అంబులెన్స్ లో డెడ్ బాడీలను తరలించారు.

## నాచారంలో మృతుల కుటుంబాలకు నివాళులు



**నాచారం, ఫిబ్రవరి 12 (నిఘా న్యూస్):** తీర్థయాత్రకు వెళ్లి వస్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలను ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పరామర్శించారు. నాచారంలోని పలు కాలనీలకు చెందిన వారి ఇళ్లకు పరమేశ్వర్ రెడ్డి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. వారికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బుధవారం నాచారంకు చేరుకున్న సురకంటి మల్లారెడ్డి ,రాంపల్లి రవి కుమార్, బోరం పేట సంతోష్, కల్యాకరి రాజు, సోమవరం శశి కాంత్ మృతదేహాలకు పరమేశ్వర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృష్ణ రెడ్డి, నాచారం డివిజన్ అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్, రామ్ రెడ్డి, అశ్వద్ధామా రెడ్డి, మహేష్ యాదవ్, లింగంపల్లి రామకృష్ణ,మామిడాల సంతోష్ రెడ్డి, గదా క్రాంతి, శ్రవణ్, చిల్క నరేష్, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ రెడ్డి బోలెం నరేష్, భారతమ్మ లీల పాల్గొన్నారు.

## డిగ్రీ బాలికలకు నెలసరిపై అవగాహన




**ఉప్పల్, ఫిబ్రవరి 12 (నిఘా న్యూస్):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్ లో రిచ్విన్ ఈవెంట్స్, యాక్టివేషన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో మహిళా సాధికారతా విభాగం ఆధ్వర్యంలో ఋతుచక్ర సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపి, పాటించవలసిన పరిశుభ్రత నియమాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన విద్యార్థినులందరికీ శానిటరీ ప్యాడ్‌లను అందించారు. కార్యక్రమంలో మహిళా సాధికారతా విభాగం సమన్వయ కర్త డా.ఎన్.రాజశ్రీ, వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్, కె.గీత, డా.ఎస్.యమునారాణి, వి.అరుణ, జి.శ్రీదేవి, పి.ధనలక్ష్మి, డా.వి.చంద్రకళ, వి.మమత, భాగ్యలత తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తు ఏర్పాట్లు

## అధికారుల శిక్షణ తరగతులలో కలెక్టర్ సిద్ధా పట్నాయక్ ఆదేశం






**నారాయణపేట, ఫిబ్రవరి 12 (నిఘా న్యూస్):** గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. రిటర్నింగ్ అధికారులు,స్టేజ్ %×% సహాయ రిటర్నింగ్ అధికారులకు జిల్లా కేంద్రంలోని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ సింగారం లో బుధవారం మొదటి దశ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తుగానే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. నియమ, నిబంధనలపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా నిబంధలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని హితవు పలికారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల కమిషన్ ప్రకటనను అనుసరిస్తూ ఆర్.ఓలు నోటిఫికేషన్ జారీ చేసి, ఆ రోజు నుండే సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాల ఎన్నిక కోసం నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా ఉండే గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ముందుగానే ఎంపిక చేసుకుని, నోటిఫికేషన్ లో స్పష్టంగా వివరాలను పొందుపర్చాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. సమయ పాలనను పక్కాగా పాటిస్తూ, నామినేషన్ల స్వీకరణ కేంద్రం గదిలో తప్పనిసరిగా గోడ గడియారం అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులతో పాటు వారి ప్రతిపాదకులు స్థానికులేనా అన్నది ఓటరు జాబితా ఆధారంగా నిర్ధారణ చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా నామినేషన్ల ఉపసంహరణ కోసం అభ్యర్థులు కాకుండా, వారి తరపున ప్రతిపాదకులు వచ్చిన సమయంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతనే ఉపసంహరణకు అనుమతించాలని కలెక్టర్ సూచించారు.

## వరుణ్ తేజ్,నిత్య శ్రీని పరామర్శించిన ఎమ్మెల్యే

### తల్లి పైశాచికత్వానికి బలైన చిన్నారులకు నీలోఫర్ ఆసుపత్రిలో చికిత్స



**డోర్నకల్, ఫిబ్రవరి 12 (నిఘా న్యూస్):** డోర్నకల్ మండలం జోగ్యతండాలో తల్లి ఉష, పైశాచికానికి భలై హైదరాబాద్ నిలోఫర్ హాస్పిటల్ లో చావు బ్రతుకుల మధ్య పోరాటం చేస్తున్న వరుణ్ తేజ్(7(నిత్యశ్రీ(5) చిన్నారులను పరామర్శించిన ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్, పిల్లల ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని, డాక్టర్లను ఎమ్మెల్యే రామచంద్ర నాయక్, కోరారు. చిన్నారుల ఆరోగ్య పరిస్థితి ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని కుటుంబ సభ్యులకు తెలిపారు. వారి వెంట జోగ్యతండా గ్రామ కాంగ్రెస్ నాయకులు ఆంగోత్ వెంకన్న తదితరులు ఉన్నారు.

## శ్రీ హరి హర క్షేత్రంలో వైభవంగా శివ మహా పడిపూజ



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 12 (నిఘా న్యూస్):** పరమేశ్వరుని కృప కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని శ్రీ హరి హర క్షేత్ర దేవస్థానం పాలకమండలి చైర్మన్ డాక్టర్ పి.నాగిరెడ్డి అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని భరత్ నగర్ శ్రీహరి హర క్షేత్ర ఆలయ ప్రాంగణంలో కోహిర్ నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శివ మహా పడిపూజ కార్యక్రమంలో నాగిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాగిరెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, కష్టనష్టాలను తట్టుకొని ప్రతి ఒక్కరు వారి జీవితంలో ఉన్నతంగా రాణించాలని వారందరికీ పరమేశ్వరుని అనుగ్రహం సిద్ధించాలని ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ యాదవ్, జగదీష్, సంజీవరెడ్డి, రమేష్, వికె రావు, నాగరాజు, వేణు, రమేష్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సేవాలాల్ జయంతికి అధికారిక సెలవు ప్రకటించాలి

### మంత్రి సీతక్కకు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ వినతి



**హైదరాబాద్, ఫిబ్రవరి 12 (నిఘా న్యూస్):** ఈనెల 15న బంజారా (లంబాడీల) ఆరాధ్యదైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారిక సెలవు ప్రకటించాలని కోరుతూ బుధవారం కమాండ్ కంట్రోల్ లో సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన ప్రత్యేక సమీక్ష సమావేశ ప్రాంగణంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేసినట్లు లంబాడీల(బంజారా) ఐక్యవేదిక(లైవ్) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఇందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి సీతక్క సంత్ శ్రీ సేవాలాల్ జయంతి సెలవు గూర్చి వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి చర్చించి జయంతికి సెలవు వచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉద్యోగ సంఘాల నాయకులు బోడ భద్రు నాయక్, లైవ్ ముఖ్య సమన్వయ కర్త గుగులోత్ రమేష్ జాదవ్, కన్వీనర్ రాందాస్ నాయక్, రాష్ట్ర ఆర్గనైజర్ కన్వీనర్ గుగులోత్ ప్రవీణ్ నాయక్, రాజు నాయక్ పాల్గొన్నారు.

## మేడారం జాతరలో కోరం లక్ష్మి పూజలు



**మేడారం, ఫిబ్రవరి 12 (నిఘా న్యూస్):** ములుగు జిల్లా మేడారం లో ఈ నెల 12 వ తేదీ నుండి 15 వరకు నాలుగు రోజుల పాటు ఆదివాసీల ఆచార సాంప్రదాయాలతో జరిగే మినీ మేడారంలో వన దేవతలైన సమ్మక్క సారక్క తల్లులను దర్శించుకున్న ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే సతీమణి కోరం లక్ష్మి. ఆమె వెంట ఆదివాసి నాయకులు సూర్నపాక సత్యనారాయణ ఇల్లందు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎట్టి హరికృష్ణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాదిగ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదూరి రవి ఇల్లందు మండల సిపిఐ పార్టీ నాయకులు వడ్ల శ్రీను జగ్గాని అనిల్ శంకర్ నాని తదితరులు పాల్గొన్నారు.

## ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ జన్మదిన వేడుకలు





**చింతూరు, ఫిబ్రవరి 12 (నిఘా న్యూస్):** ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జెకె సి టి ట్రస్ట్ చైర్మన్ మొహమ్మద్ జమాల్ ఖాన్ జన్మదినోత్సవ సందర్భంగా బుధవారం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో 60 మంది రోగులకు పాలు పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల సౌకర్యాలు రోగులకు అందుబాటులో ఉండాలని కోరారు. ప్రధానంగా గర్భిణీ స్త్రీలు పలు జాగ్రత్తలు తీసుకుంటూ మంచి పౌష్టికాహారం ప్రతిరోజు ఆహారంలో ఉండేలా చూసుకోవాలని ఆస్పత్రి సిబ్బంది వైద్యులు మందులు సరిపడా ఉండేందుకు గాను ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆసుపత్రిలో సిబ్బంది ప్రవర్తన రోగులకు అందుతున్న సేవలను ఎప్పటికప్పుడు తెలుసుకునే ఒక మంచి సాధనం ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఆసుపత్రి సూపరిండెంట్ కోటిరెడ్డి మాట్లాడుతూ జమాల్ ఖాన్ ట్రస్ట్ ద్వారా ఎన్నో ప్రజా సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని దానిలో భాగంగానే ఈ ఆసుపత్రిలో త్రాగునీటి సమస్యను అడిగిన వెంటనే 60 వేల రూపాయలను ఖర్చు చేసి బోర్ ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. మరెన్నో పుట్టినరోజులు జరుపు కోవాలని అందరికీ ఆదర్శంగా ఎదుగుతూ ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు టి.జోష్ణప్రియ భవాని. ఈఎన్టి స్పెషలిస్ట్, ఎముకల కళ్ళ శస్త్ర చికిత్స నిపుణులు వై.కృష్ణ కౌశిక్ రెడ్డి, చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ ఎల్ శ్రీహర్ష, ఎం సాయి కిషోర్ జనరల్ మెడిసిన్ నిపుణులు, ఎస్ శశికళ స్త్రీల వైద్య నిపుణులు, వైవి.రమణ రావు, స్త్రీల వైద్య నిపుణు, కే.భరద్వాజ్, సాధారణ వైద్య నిపుణులు ఎంబిబిఎస్, ట్రస్ట్ సభ్యులు ఎస్కే రసూల్, ఎస్.కే.రియాజ్, రాచూరు చంద్రశేఖర్, అజీజ్, షాజహాన్ తదితరులు పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్ సర్కిల్ సుభాష్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోమన్నగారి శ్రీధర్ రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలను హన్మంత్ రెడ్డి, సుభాష్ నగర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుల హరికిరణ్ పటేల్, మాజీ కౌన్సిలర్ బొబ్బ రంగారావు, కరణ్, భాస్కర్ రెడ్డి నర్సింహా రెడ్డి గురువా రెడ్డి, సత్తి రెడ్డి నగేష్ రెడ్డి, రాజు చారి నాగేంద్ర శ్యామ్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

*-కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 12 (నిఘా న్యూస్):*

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**మల్లాపూర్, ఫిబ్రవరి 12 (నిఘా న్యూస్):** ఉప్పల్ మండలం, మల్లాపూర్ స్వాగత్ కన్వెన్షన్ హాల్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కేంద్రంలోని వెస్లీ కో-ఎడ్యుకేషన్ హై స్కూల్ ఆదివారం పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ఉప్పల్ మండలం, మల్లాపూర్ స్వాగత్ కన్వెన్షన్ హాల్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కేంద్రంలోని వెస్లీ కో-ఎడ్యుకేషన్ హై స్కూల్ 1999-2000 బ్యాచ్ ఆదివారం మల్లాపూర్ స్వాగత్ కన్వెన్షన్ హాల్లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 25 ఏళ్లు పూర్తి కావడంతో సిల్వర్ జూబ్లీ కార్యక్రమాన్ని గురువులతో విద్యార్థులు కలిసి వైభవంగా నిర్వహించారు. 1999-2000 బ్యాచ్ విద్యార్థులు కర్ణాటక రాష్ట్రం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు, తెలంగాణ రాష్ట్రం వరంగల్, హైదరాబాదు, తదితర ప్రాంతాల్లో స్థిరపడిన కొంత మంది పూర్వ విద్యార్థులు అందరు ఒకే వేదికపై కలుసుకొని అలనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పిన రామప్ప, ఇమాన్యుల్, సుమిత్ర, పంచరత్నం, గంగాదేవి గురువులను ఆహ్వానించి వారి ఆశీర్వాదం పొందారు. అనంతరం దివంగతులైన ఉపాధ్యాయులు, విద్యార్థులకు ఆత్మశాంతి కోసం నివాళులర్పించారు. జ్యోతిని వెలిగించి, కేకు కటింగ్ చేసి సిల్వర్ జూబ్లీ వేడుకలను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయుల విద్యాబోధనను గుర్తు చేసుకొని వారిని కొనియాడారు. ఆ తర్వాత ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం యువత పాటుపడాలని అన్నారు. జీవితంలో ఏ స్థాయిలో ఉన్నా కూడా తల్లిదండ్రులను, గురువులను మర్చిపోవద్దన్నారు. అనంతరం గురువులతో విద్యార్థులు జ్ఞాపికలను అందుకున్నారు. అనంతరం గురువులు విద్యార్థులు కలిసి ఆటపాటలతో ఆనందంగా గడిపారు.

## గర్భిణీ స్త్రీల ఆరోగ్యమే లక్ష్యం.. ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్.భాను



**తాండూరు, ఫిబ్రవరి 12 (నిఘా న్యూస్):** మహిళలు గర్భం దాల్చిన నాటి నుండి, సుఖ ప్రసవం అయ్యేవరకు ఆసుపత్రికి సందర్శించిన ప్రతి గర్భిణీ స్త్రీకి నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ భాను, ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్.వీణ, డాక్టర్ తహెరీన్ వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దరిమీది రవిశంకర్ ఆధ్వర్యంలో తాండూరు పట్టణ కేంద్రంలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రంలోని గర్భిణీ స్త్రీల ఓపి వైద్య విభాగానికి సందర్శించిన గర్భిణి స్త్రీలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి కృషి చేస్తున్నామని వివరించారు. అదేవిధంగా మహిళలకు ఏవైనా అనారోగ్య సమస్యలు ఏర్పడితే నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. ఓ.పి సంఖ్య గణనీయంగా పెరిగిందని తెలిపారు. రోజుకు 150 నుండి 200 వరకు గర్భిణీ స్త్రీలు, మహిళలు ఓపి విభాగానికి సద్వినియోగం చేసుకుంటున్నారని అన్నారు. రోజుకు 20 నుండి 50 మంది వరకు గర్భిణి స్త్రీలకు గ్రోత్ డాప్లర్, టీఫా స్కానింగ్ తో ఆరోగ్య పరీక్షలు చేయడం జరుగుతుందని వెల్లడించారు. ప్రయోగశాలలో 100 నుండి 120 మంది వరకు గర్భిణీ స్త్రీలకు మహిళలకు రక్త పరీక్షలు, మూత్ర పరీక్షలు, తదితర అవసరం మెరకు పరీక్షలు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. గర్భిణి స్త్రీలకు ఐరన్, కాల్షియం, మల్టీవిటమిన్ మాత్రలతో పాటు ఇంకా అవసరమైన మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందని వెల్లడించారు. తదితర అనారోగ్య సమస్యలతో వచ్చిన మహిళలకు యాంటీబయాటిక్ మాత్రలు సైతం పంపిణీ చేయడం జరుగుతుందని తెలియజేశారు. గర్భిణీ స్త్రీలకు క్రమం తప్పకుండా సంబంధిత డాక్టర్లను సంప్రదించి తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని సూచించడం జరుగుతుందన్నారు. డాక్టర్లు సూచించిన ఆరోగ్య సూచనల ప్రకారం గర్భిణీ స్త్రీలు ఆరోగ్య పరీక్షలు చేసుకుంటూ సూచనలు, సలహాలు పాటించి, సాధారణ ప్రసవానికి సిద్ధమై పండంటి శిశువును జన్మిస్తారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ నిర్మల ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

## పేద కుటుంబానికి నిత్యావసరాలు అందజేత



**ముస్తాబాద్, ఫిబ్రవరి 12 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన క్రాంతి యూత్ సభ్యులు ఆపద అంటే చాలు ఆలోచించకుండా తమకు తోచిన విదంగా పేద కుటుంబాలకు అండగా చేయూతను అందిస్తూ తోటి యూత్ సభ్యులలో ఎవరికి ఎలాంటి ఆపద ఉన్న క్రాంతి కిరణంలా ప్రకాశిస్తూ గ్రామంలో తమ సేవలతో పేద ఇండ్లలో వెలుగులు నింపుతున్నారు గ్రామంలోని తీపిరి శ్రీఖర్ తండ్రి తిపిరి నారాయణ ఇటీవల మరణించగా మృతుడు నారాయణ నిరుపేద కుటుంబం కావడంతో 50 కేజీల బియ్యం వంట సామాగ్రి యూత్ సభ్యులందరూ కలిసి తోటి యూత్ సభ్యుడైన శ్రీకర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో బాలు, నరేష్, అంజి, అశోక్, చంద్రశేఖర్, నరసింహులు, రామస్వామి, రాజు, బాలకిషన్, కృష్ణ, ప్రశాంత్, వెంకటేష్, సంతోష్, రాజు, దేవరాజ్, భూమయ్య, ప్రశాంత్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతులు కల్పించడమే ప్రధాన ధ్యేయం



**బాలాపూర్, ఫిబ్రవరి 12 (నిఘా న్యూస్):** కార్పొరేషన్ లో అన్ని కాలనీలలో మౌలిక వసతులు కల్పించాలన్నదే ప్రధాన ధ్యేయమని మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బడంగ్పేట్ కార్పొరేషన్ మాజీ మేయర్ టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగురింత పారిజాత సహకారంతో 26వ డివిజన్ తిరుమలనగర్ కాలనీలో బీటి రోడ్డు వేయించామన్నారు. తాము మాటలకు పరిమితం కాదని అభివృద్ధి చేసి చూపిస్తామని ఆయన అన్నారు. రాజకీయాలు చేయడం కాదు. ప్రజా సమస్యలే తమ సమస్యగా భావించుకొని మాట ఇచ్చిన ప్రకారం పనులు చేసి చూపిస్తామని ఆయన తెలిపారు. మాజీ మేయర్ పారిజాత సహకారంతో ప్రతి కాలనీలలో రోడ్డు డ్రైనేజీ వ్యవస్థ, వీధిపాలు ఉండేలా కృషి చేస్తామని అన్నారు. రోడ్డు నిర్మాణానికి సహకరించిన మాజీ మేయర్ కు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## మినుము వరి పంటలను పరిశీలించిన ఏవో కృష్ణయ్య




**బెల్లంకొండ, ఫిబ్రవరి 12 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా రబీలో వేసిన వరి మినుము పంటలను వ్యవసాయ అధికారి క్రిష్ణయ్య బుధవారం పరిశీలించారు.వరి పంటలో మొవ్వ పురుగు, ఉల్లి కోడు ఆశించకుండా కార్బో ఫ్యూరాన్ 3 జి గుళికలు ఎకరాకు 10 కేజీల చొప్పున 20 కేజీల ఇసుకతో కలిపి చాలుకోవాలని సూచించడం అయినది. గట్ల పైన గడ్డి లేకుండా శుభ్రం గా ఉంచుట వలన వరిలో పాము పొడ తెగులు రాకుండా చూసుకోవచ్చు అని తెలిపారు.మినుము పంట ఆరోగ్యం గా ఉన్నట్లు గమనించి అవసరం మేరకు మాత్రమే రసాయనాలు పిచికారి చేసుకోవాలని సూచించారు. రైతు సోదరులు వారి విశిష్ట సంఖ్య కోసం గ్రామం లోని రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు.

# ఎంపీటీసీ/జెడ్పిటిసి ఎన్నికల నిర్వహణకు సిద్ధం కావాలి

## అదనపు కలెక్టర్ (రెవిన్యూ) మాధురి

**సంగారెడ్డి, ఫిబ్రవరి 12 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో జరగనున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ అధికారులు సిద్ధం కావాలని ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని జిల్లా అదనపు కలెక్టర్ మాధురి పేర్కొన్నారు. బుధవారం సంగారెడ్డి జడ్పీ సమావేశ మందిరంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల విధులను నిర్వర్తించనున్న రిటర్నింగ్ అధికారులకు, సహాయ రిటర్నింగ్ అధికారులకు రాష్ట్రస్థాయిలో శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్లు, జిల్లా శిక్షణ నోడల్ అధికారి రామాచారి ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో నిర్వహించిన ఎన్నికల అనుభవాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలను తూ.చ. తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వహించాలని హితవు పలికారు. ఈ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని అన్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను పూర్తి పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా ప్రతి అధికారి పూర్తి నిబద్ధతతో పనిచేయాలని అన్నారు. ఎన్నికల నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి, వాటిని ఖచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎన్నికలు బ్యాలెట్ పత్రాల ద్వారా జరుగనున్న నేపథ్యంలో, నోటిఫికేషన్ జారీ నుండి నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ, గుర్తుల కేటాయింపు, పోలింగ్, కౌంటింగ్ వరకు ప్రతి దశలో రిటర్నింగ్ అధికారులు అత్యంత జాగ్రత్తగా, పూర్తిస్థాయిలో బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థికి పూర్తి అవకాశం కల్పించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. నోటిఫికేషన్ జారీ చేసిన తక్షణమే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కావాలని, అభ్యర్థులు ఎన్ని నామినేషన్లు సమర్పించినా వాటిని పూర్తిగా పరిశీలించి, ఆమోదించినవి, తిరస్కరించినవి, తిరస్కరణకు గల కారణాలను స్పష్టంగా ప్రకటించాలని సూచించారు. అభ్యర్థి నామినేషన్ దాఖలు చేయడానికి అతడితో పాటు ప్రతిపాదకుడు, మరో వ్యక్తి కలిపి గరిష్టంగా ముగ్గురికి మాత్రమే రిటర్నింగ్ అధికారి గదిలో ప్రవేశం కల్పించాలన్నారు. అభ్యర్థులతో పాటు వారి ప్రతిపాదకులు స్థానికులేనని ఓటరు జాబితా ఆధారంగా నిర్ధారణ చేసుకోవాలని, ప్రతి అంశాన్ని అధికారికంగా పూర్తిగా



పరిశీలించిన తరువాతే ఉపసంహరణకు అనుమతించాలని ఆదేశించారు. సమయపాలన ఖచ్చితంగా పాటించాలని, ఎన్నికలు పూర్తిగా నిబంధనలకు అనుగుణంగా నిర్వహించి, పోలింగ్, కౌంటింగ్ సమయంలో సమస్యలు రాకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని



సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు జడ్పిసిఇఓ స్వప్న, అదనపు డి ఆర్ డి ఓ బాలరాజు, జిల్లాలోని ఎంపీడీవోలు, సంబంధిత ఎన్నికల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



**అంబర్ పేట్, ఫిబ్రవరి 12 (నిఘా న్యూస్):** అంబర్ పేట డివిజన్ ప్రేమ్ నగర్ గ్రీన్ ల్యాండ్ హొటల్ లైన్ లో 15 లక్షల రూపాయల నిధులతో నూతనంగా చేపట్టిన సీసీ రోడ్ పనులను ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రేమ్ నగర్ లో సుమారుగా 7,50 లక్షల రూపాయలతో నూతన సీసీ రోడ్డు పనులను 8 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నాలా కనెక్టింగ్ రోడ్డుని ప్రారంభించామని తెలిపారు. ఇప్పటికే ప్రేమ్ నగర్ లో అనేక బస్తీలలో నూతన రహదారులు నిర్మించడం జరిగిందని, ప్రతి బస్తిలో కూడా నూతన రహదారులు నిర్మిస్తామని డివిజన్ ని ఆదర్శవంతమైన డివిజన్ గా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిఈ ప్రశాంతి, వర్క్ ఇన్స్పెక్టర్ దుర్గ, బిఆర్ఎస్ పార్టీ అంబర్ పెట్ డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి జాఫర్, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, మైనార్టీ నాయకులు, స్థానిక బస్తీ ప్రజలు పాల్గొన్నారు.

## తెలంగాణ ఎలక్ట్రిసిటీ యూనియన్ ప్లాటినం జూబ్లీ వేడుకలు



**మోత్కూరు, ఫిబ్రవరి 12 (నిఘా న్యూస్):** తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 1104 ఏర్పడి బుధవారము 75 సం.రాల(ప్లాటినం జూబ్లీ) వేడుకలను మోత్కూర్ సబ్ డివిజన్ కార్యాలయంలో యూనియన్ సబ్ డివిజన్ లీడర్ గొడిశాల వెంకన్న యూనియన్ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనియన్ ఏర్పడిన నాటి నుండి నేటి వరకు కార్మికుల హక్కులకై పోరాడిందని, అలాగే కార్మికులకు ఏ సమస్య వచ్చినా యాజమాన్యంతో కొట్లాడి పరిష్కరించిందన్నారు. విద్యుత్ సంస్థలను అభివృద్ధి పథంలో నడిపించడంలో కూడా శక్తివంచన లేకుండా కృషి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ నాయకులు గొడిశాల నరసయ్య, డివిజన్ అదనపు కార్యదర్శి ముత్యం గోపాల్, సెక్షన్ లీడర్లు కాటం శ్రీనివాస్, ఉపేంద్ర చారి, శేఖర్, మత్స్యగిరి, సీనియర్లు జాకీర్ హుస్సేన్, సోమయ్య, టీ.శ్రీనివాస్, పి.శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్, వెంకటేష్, నరేష్, సురేష్, మహేష్, కిరణ్, తిరుమల్, భూమయ్య, మోత్కూర్, గుండాల, ఆత్మకూర్, అడ్డగూడూరు మండలాల కార్మికులందరూ పాల్గొన్నారు.

## చీర్యాలలో ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ



**కీసర, ఫిబ్రవరి 12 (నిఘా న్యూస్):** కీసర మండల్ చీర్యాల గ్రామాల్లో ఇందిరమ్మ హౌసింగ్ పట్టాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ శాసన మండలి చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కీసరలో 44, చీర్యాలలో 27 లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారు. లబ్ధిదారులకు పట్టాలు అందజేసిన అనంతరం డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ఇందిరమ్మ హౌసింగ్ పథకం ద్వారా గృహరహితుల ఆశయాన్ని నెరవేర్చేందుకు చర్యలు తీసుకుంటోందని, పేద ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ బొమ్మలపల్లి చైర్మన్ నర్సింలు యాదవ్, కీసర మండల్ అధ్యక్షులు కోళ్ల కృష్ణ యాదవ్, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి

**తాండూరు, ఫిబ్రవరి 12 (నిఘా న్యూస్):** రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి వెల్లడించారు. అధిక రాబడిని దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ వైవిధ్యకరణకు ఉద్యానవన పంటలు మెరుగైన ప్రత్యామ్నాయాన్ని అందిస్తాయని వారు తెలిపారు. తాండూరు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో 75 శాతం సబ్సిడీతో 111 మంది రైతులకు మంజూరైన తుంపర సేద్య యూనిట్లను ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి, ఉద్యానవన జిల్లా అధికారి సత్తార్, తాండూరు ఉద్యానవన అధికారిణీ కమల, అధికారులు సాయికిరణ్ తదితరులు కలిసి రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రైతులకు రాయితీ



పథకాలు అందలేదని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రాయితీల పథకం ప్రారంభించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రైతులు తక్కువ నీటితో ఎక్కువ సాగు చేయడానికి తుంపర సేద్య పరికరాలు ఉపమెగిస్తే లాభసాటిగా ఉంటుందని రైతులకు భరోసా కల్పించారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని స్పష్టంగా వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ రాయితీ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. అధిక దిగుబడి కోసం ఉద్యానవన, వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు పంటలు పండించి రైతులు ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రభుత్వం ఆశయం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

### వైద్య విద్యార్థులతో సమానంగా..

# వెటర్నరీ విద్యార్థులకు స్టైఫండ్ ఇవ్వాలి

## రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కె.వి.వి.ప్రసాద్



**గన్నవరం, ఫిబ్రవరి 12 (నిఘా న్యూస్):** మెడికల్ విద్యార్థులతో పాటు సమానంగా వెటర్నరీ విద్యార్థులకు స్టైఫండ్ ఇవ్వాలని రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కె.వి.వి ప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నాడు కేసరపల్లి ఎన్టీఆర్ వెటర్నరీ కాలేజీ విద్యార్థులు స్టైఫండ్ పెంచాలని డిమాండ్ చేస్తూ గత పది రోజులుగా రిలే నిరాహార దీక్ష చేస్తున్నారు. వీరికి సంఘీభావంగా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కె వి వి ప్రసాద్, సీపీఐ పట్టణ కార్యదర్శి కాట్రగడ్డ రామచంద్ర జోషి, ఏ ఐ వైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. పరుచూరి రాజేంద్ర, రాష్ట్ర ఉపాధ్యక్షులు యుగంధర్, రాష్ట్ర సహాయ కార్యదర్శి సుభాని, రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రభాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయికుమార్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కేవీపీ ప్రసాద్ మాట్లాడుతూ గత 13 ఏళ్లుగా వెటర్నరీ విద్యార్థులకు రూ.ఏడు వేలు స్టైపెండ్ ఇస్తున్నారని అవి ఎటు చాలటం లేదని అన్నారు. కానీ విద్యార్థులు ఫీజులు 13 ఏళ్ల క్రితం 10 వేలు ఉన్న ఫీజు ఇప్పుడు 45 వేలు వరకు పెంచుతూ వచ్చారని అన్నారు. మెడికల్ కాలేజీ విద్యార్థులు లకు స్టిపెన్డ్ పెంచుతూ వెటర్నరీ విద్యార్థులకు ఏడు వేలుఇవ్వటం దారుణమని విమర్శించారు. రాజస్థాన్లో 24 వేలు, ఉత్తరప్రదేశ్లో 23,500, పశ్చిమ బెంగాల్లో 20వేలు, కేరళలో 20 వేలు ఇస్తుంటే గత 13 ఏళ్లుగా వెటర్నరీ విద్యార్థులకు ఏడు వేలఇవ్వటం దారుణం అన్నారు. గత ప్రభుత్వంలో మంత్రి ఇచ్చిన హామీ తుంగలో తొక్కారని ఆయన విమర్శించారు. విద్యార్థులతో బేరసారాలు కాదు సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని సూచించారు. కూటమి ప్రభుత్వం మంత్రి నారా లోకేష్ విద్యార్థుల సమస్యలపై స్పందించి సరైన నిర్ణయం తీసుకోవాలని లేని పక్షంలో విద్యార్థుల సమస్యలు పరిష్కరించే వరకు వారికి మద్దతుగా ఉంటామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థలో పశువుల రంగం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. పాలు, మాంసం, గుడ్లు ఇతర జంతువుల ఉత్పత్తిని అమ్మకాల ద్వారా సుమారు కోట్లాది రూపాయలు సమకూరుస్తుందని అన్నారు. నేల మీద ఎన్నో జీవాలు మనలో కొన్ని, జనంలో కొన్ని, వ్యవసాయ రంగానికి సహాయంగా కొన్ని, ఆరోగ్యానికి ఆహారముగా కొన్ని ఇలా అనేక రకాలుగా వాటిని ఆధారంగా జీవిత గమనంలో అంతర్భాగంగా ఉన్న పశు వైద్యం అటువంటి వైద్యం చేసే వెటర్నరీ విద్యార్థులకు అన్యాయం చేయటం తగదన్నారు. సమస్యను వెంటనే సంబంధిత మంత్రి పరిష్కరించాలని కోరారు. ఏ ఐ వైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరుచూరి రాజేంద్ర మాట్లాడుతూ వెటర్నరీ విద్యార్థులు చాలీ చాలని స్టిపెన్డ్ తో అనేక ఇబ్బందులు పడుతున్నారని, విద్యార్థులు డైరీ ఫార్మ్, వెటర్నరీ ఫిషరీ ఫార్మ్ కు వెళ్లి అక్కడ విద్యార్థులు ప్రాక్టికల్స్ చేస్తున్నప్పుడు వారికి పడే ఇబ్బందులు ప్రభుత్వానికి తెలియట్లేదని విమర్శించారు. విద్యార్థులు గత 13 ఏళ్లుగా ఫీజులు పెరుగుతున్న స్టిపెన్డ్ పెరగటం లేదని విమర్శించారు. మెడికల్ కాలేజీ విద్యార్థులకు ఇచ్చే స్టిపెన్డ్ వెటర్నరీ విద్యార్థులకు ఎందుకు ఇవ్వటం లేదని, వారికి అన్యాయం చేయటం కాదా అని ప్రశ్నించారు. విద్యార్థులకు న్యాయం జరిగే వరకూ తమ మద్దతు తెలుపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కాట్రగడ్డ రామచంద్ర జోషి, ఏఐ వై ఎఫ్ నాయకులు లాజర్ జి,పరుచూరి రాజేంద్ర, యుగంధర్, సుభాని, ప్రభాకర్, సాయికుమార్, విద్యార్థి నాయకులు నరసింహారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా కోఆర్డినేటర్..

### జానీ భాష దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**బెల్లంకొండ, ఫిబ్రవరి 12 (నిఘా న్యూస్):** పెదకూరపాడు నియోజకవర్గ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ షేక్ కోమటికుంట జానీ భాష నివాసానికి పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ వారి సతీమణి భాష్యం లావణ్య, జానీ భాష నివాసానికి వెళ్లి జానీ భాషలో వారి సతీమణి మహిముదాను ఆశీర్వదించారు. గత నెల క్రితం జానీ భాష మహిముదలకు వివాహం జరిగింది. ఆ వివాహానికి ఎమ్మెల్యే హాజరు కాలేక పోయారు. మండల కేంద్రంలో ఒక కార్యక్రమానికి హాజరై జానీ భాష నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట తెదేపా రాష్ట్ర మైనార్టీ నాయకులు పిఎస్కే మస్తాన్ షరీఫ్ వెన్నా సీతారామిరెడ్డి సర్పంచ్ సముద్రం వెంకట్రామిరెడ్డి గుడిసె కొండయ్య ఓర్ఫ్ ఆనంద్ పిఎస్కే రసూల్ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆడుకుంటూ చెరువులో పడిన చిన్నారి మృతి



**తూప్రాన్, ఫిబ్రవరి 12 (నిఘా న్యూస్):** తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని పెద్ద చెరువులో మహమ్మద్ చాంద్ పాషా నైన నేను భార్య, నా కూతురుతో కలిసి బట్టలు ఉతకడానికి పెద్ద చెరువు సమీపంలోకి వెళ్ళాం, అయితే బట్టలు ఉతికే క్రమంలో నేను నా భార్య నిమగ్నమై యుండగా, నా కూతురు జుబేరియా (5) ఆడుకుంటూ చెరువులో కాలుజారి పడిపోయింది. తక్షణమే మేము మా పాపను నీటి నుండి తీసి హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు మా పాపను పరిశీలన చేసి అప్పటికే చనిపోయిందని నిర్ధారించారు. ఇందులో ఎవరి ప్రమేయం గాని అనుమానం లేదని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో తల్లిదండ్రులు పేర్కొనడంతో తూప్రాన్ పోలీసులు కేసును నమోదు చేశారు.

# రేషన్ కార్డుల దరఖాస్తు కోసం ఎగబడిన జనం

- రద్దీతో కిటకిటలాడుతున్న అంబర్ పేట మండలంలోని మీ సేవా కేంద్రాలు
- అదనంగా డబ్బులు వసూలు చేస్తున్న మీ సేవ కేంద్రాల నిర్వహకులు

**అంబర్ పేట, ఫిబ్రవరి 12 (నిఘా న్యూస్):** కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవడానికి అంబర్ పేట మండలంలోని మీ సేవా కేంద్రాలకు జనం పోటెత్తారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన అనంతరం దాదాపు పదేళ్ల పాటు కొత్త రేషన్ కార్డుల జారీ, మార్పులు, చేర్పులు పూర్తిగా నిలిచిపోయిన విషయం తెలిసిందే. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో కొత్త రేషన్ కార్డులపై హామీ ఇచ్చిన ఏడాది కాలం వరకు కొత్త కార్డుల జారీ ప్రక్రియను చేపట్టలేదు. సుదీర్ఘకాలంగా పేద ప్రజలు కొత్త కార్డుల కోసం ఎదురు చూస్తుండగా ఎట్టకేలకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ తీపికబురు వినిపించింది. గత మూడు రోజులుగా దరఖాస్తుల స్వీకరణ కోసం ఏర్పడిన అయోమయానికి పౌరసరఫరాల శాఖ తెరదించుతూ మీ సేవా కేంద్రాలలో కొత్తగా కార్డులు అవసరం ఉన్న వారితో పాటు మార్పులు చేర్పులకు ఈ నెల 10వ తేదీ నుంచి అవకాశం కల్పించింది.




దీంతో అంబర్ పేట మండల పరిధిలోని ప్రజలు కొత్త కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవడానికి ఇక్కడి మీ సేవా కేంద్రాల వద్ద బారులు తీరారు. అయితే గతంలో ప్రజావాణి, ప్రజాపాలనలో రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసిన వారు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని పౌర సరఫరాల శాఖ అధికారులు స్పష్టం చేసినా ప్రజలు పట్టించుకోలేదు. పాత దరఖాస్తులను పరిగణలోకి తీసుకుంటారో లేదో అనే అనుమానాలతో తిరిగి దరఖాస్తు చేసుకోవడానికి మీ సేవ కేంద్రాలకు తరలివస్తున్నారు. తెల్లరేషన్ కార్డు కోసం గ్రామాల్లో రూ.1.50 లక్షలు, పట్టణాల్లో రూ.2 లక్షలు లోపు వార్షికాదాయం ఉండాలనే షరతు ప్రభుత్వం విధించినప్పటికీ ఇవేమీ పట్టించుకోకుండా దరఖాస్తు చేసుకునేందుకు ప్రజలు మీ సేవా కేంద్రాలకు తరలి వస్తున్నారు. దీంతో అంబర్ పేట్ పటేల్ నగర్, ప్రేమ్ నగర్, బాపూనగర్, గోల్నాక, తిలక్ నగర్, నల్లకుంట, బాగ్ అంబర్ పేట్ తదితర ప్రాంతాల్లోని మీసేవ కేంద్రాలు వందలాది మంది దరఖాస్తుదారులతో కిటకిటలాడుతున్నాయి. ఇదే అదనంగా మీ సేవ నిర్వాహకులు దరఖాస్తుదారుల నుండి అదనంగా డబ్బులు దండుకుంటున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. నిబంధనల ప్రకారం మీ సేవ కేంద్రాల నిర్వహకులు ఒక దరఖాస్తుకు రూ.45 తీసుకోవాల్సి ఉండగా, రూ.200 అక్రమంగా వసూలు చేస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. అదేవిధంగా సందెట్లో సడే మియా అన్న చందాన రేషన్ కార్డులు ఇప్పిస్తామంటూ కొందరు దళారులు దరఖాస్తుదారుల నుంచి రూ.500 నుండి 1000 రూపాయల వరకు వసూలు చేస్తున్నట్లు తెలిసింది.

# ప్రభుత్వ స్థలం కబ్జాను.. అడ్డుకున్నందుకే ఎమ్మెల్యేపై తిరుగుబాటు

- మంత్రుల సహకారంతో మోత్కూరులో అభివృద్ధి పనులు
- స్థానిక సంస్థల విజయం కోసం కలిసి పని చేద్దాం
- మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి



**మోత్కూరు, ఫిబ్రవరి 12 (నిఘా న్యూస్):** మోత్కూరు మండలంలో ఈ మధ్య జరిగిన కాంగ్రెస్ పార్టీ లొల్లి చర్చనీయాశంగా మారిందని మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఆయన బుధవారం పాత్రికేయులతో మాట్లాడుతూ తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ పై కొందరు కృత్రిమ వ్యతిరేకత ను సృష్టిస్తున్నారని వాళ్ల ఆధిపత్యం కొరకు స్వార్థ రాజకీయాలు చేస్తున్నారని తెలిపారు.ఈ ప్రాంత బిడ్డగా ఎమ్మెల్యే గా గెలిచిన దగ్గర నుండి జిల్లా మంత్రుల,ఎంపీ సహకారంతో ఈ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి తనను గెలిపించిన ప్రజల రుణం తీర్చుకోవడానికి నిత్యం నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తున్నారన్నారు.కానీ కొందరు నిజమైన కాంగ్రెస్ పార్టీ వాదులం అంటూ గత ప్రభుత్వ ఎమ్మెల్యే నాయకుల కనుసన్నల్లో పనిచేసి ఈ రోజు వాళ్ళ స్వార్థ రాజకీయాల కోసం గందరగోళం సృష్టించి 15 సం.రాల తర్వాత ఈ నియోజక వర్గానికి కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు వచ్చారన్న సంతోషం లేకుండా చేస్తున్నారని అన్నారు.ప్రస్తుతం జరుగుతున్న సంఘటనలు కాంగ్రెస్ పార్టీలో కొత్త కాదు గతంలో తుంగతుర్తి నియోజకవర్గంలో పోటీ చేసిన చేయాలనుకున్న అభ్యర్థులను సీనియర్ నాయకులు ఆధిపత్యం కోసం వాళ్ళ నియమించుకున్న నాయకులతో నియోజకవర్గంలో తిరగనియ్యకుండా అడ్డుకున్నది నిజమా కాదా, ఇప్పుడే కొత్తగా ఎమ్మెల్యే సామేల్ ను కార్యకర్తలు వ్యతిరేకిస్తున్నారు అంటూ చేస్తున్న ప్రచారం అబద్ధం అని,అడ్డగూడూరు మండలంలో ఇసుక దందా చేసే వాళ్లకి మోత్కూరు లో ఒక ప్రభుత్వ భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారితో కలిసి దోచుకుందామనుకున్న వాళ్లకు ఎమ్మెల్యే సహకరించకపోవడంతో కోమటిరెడ్డి బ్రదర్స్ కు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నట్లు లేనిపోని ఆరోపణలు చేస్తూ కొత్తగా వచ్చినవారని పాతవారని పార్టీలో వివక్ష రేపుతూ పార్టీకి నష్టం చేస్తున్నారన్నారు. రాబోయే స్థానిక ఎలక్షన్ లను దృష్టిలో పెట్టుకొని కష్టపడ్డ కార్యకర్తలను ఆగం చేయకుండా పార్టీని బలోపేతం చేస్తూ, అందరూ కలుపుకు పోతే మంచిదని తెలియజేస్తున్నాని, ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలపై అధిష్ఠానం నిజానిజాలు తెలుసుకుని అందరూ కలిసి పనిచేసేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## వాలీబాల్ లో సత్తా చాటిన హైస్కూల్ విద్యార్థినులు



**గన్నవరం, ఫిబ్రవరి 12, (నిఘా న్యూస్):** ఈ నెల 11వ తేదీ నుండి రెండు రోజుల పాటు ఉమ్మడి కృష్ణా జిల్లా అవనిగడ్డ ఉన్నత పాఠశాలలో జరిగిన కృష్ణా జిల్లా సెకండరీ పాఠశాలల క్రీడల సీనియర్ విభాగంలో బాలికల వాలీబాల్ జట్టు ద్వితీయ స్థానం సాధించినట్లు గన్నవరం మండలం, వీరపనేనిగూడెం హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావు బుధవారం తెలిపారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన జట్లతో పోటీ పడి వీరపనేనిగూడెం బాలికల జట్టు చక్కటి క్రీడా ప్రతిభ ప్రదర్శించడంతో ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నట్లు వెంకటేశ్వరావు తెలిపారు. నైపుణ్యం ప్రదర్శించిన విద్యార్థినులను ఉత్తమ శిక్షణ ఇచ్చి ప్రోత్సహించిన వ్యాయామ విద్య సహాయకులు సి. హెచ్. బాల కృష్ణను ప్రధాన ఉపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, గన్నవరం జోన్ అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యదర్శులు, పి. వెంకటేశ్వరావు, బి. యస్. రామ చంద్రుడు, యస్. వెంకటేశ్వరరావు, సలహాదారు యస్. సుబ్బారావు లను అభినందించారు.

## రేషన్ దరఖాస్తుల కోసం మీ సేవ కేంద్రాల్లో కిక్కిరిసిన జనం

### ఉప్పల్ సర్కిల్లో 38,821 కార్డులు, 2621 దరఖాస్తులు



**ఉప్పల్, ఫిబ్రవరి 12 (నిఘా న్యూస్):** ఉప్పల్ పరిధిలో మొత్తం సర్కిల్లో 51 రేషన్ కార్డు దుకాణాలు ఉండగా 38,821 రేషన్ కార్డులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఉప్పల్ సర్కిల్ పరిధిలో కొత్తగా రేషన్ కార్డుల కోసం 2621 దరఖాస్తులు వచ్చాయి. మరోవైపు ప్రభుత్వం తాజాగా నూతన రేషన్ కార్డులు కావాలనుకున్నవారు మీ సేవలో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించింది. ఉప్పల్, రామంతపూర్ మీసేవల వద్ద జనం బారులు తీరారు. రేషన్ కార్డుల అప్లికేషన్, ఆధార్ అప్డేట్ కోసం బారులు తీరారు. ఉదయం ఆరు గంటల నుండిన క్యూలో నిలబడినా తమ వంతు రాలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. స్టాఫ్ కొరతతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని మీసేవ నిర్వాహకులు చెబుతున్నారు. అయితే ప్రజాపాలనలో రేషన్ కార్డులపై దరఖాస్తు చేసుకున్నవారు తిరిగి దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని అధికారులు పేర్కొన్నప్పటికిని తిరిగి చాలామంది ప్రజలు రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకుంటున్నారు.

## ఏసీబీకి చిక్కిన వికారాబాద్ జిల్లా ధారూర్ ఎస్ఐ



**వికారాబాద్, ఫిబ్రవరి 12 (నిఘా న్యూస్):** కేసు విషయంలో స్టేషన్ బెయిల్ ఇప్పించేందుకు రూ.30 వేలు లంచం తీసుకుంటూ వికారాబాద్ జిల్లా ధారూర్ ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్ ఏసీబీకి చిక్కాడు. ఈ లంచం సొమ్మును బాధితుడి నుంచి తొలుత స్టేషన్లోని డ్రైవర్ బీరప్ప తీసుకున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. ఆ తర్వాత ఆ డబ్బును ఎస్ఐకి ఇస్తుండగా రెడ్హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు పేర్కొన్నారు. ఎవరైనా లంచం అడిగితే 1064కు డయల్ చేయాలని సూచించారు.

## ముగిసిన గరిగుట్ట పెద్దమ్మ జాతర

### నేతలను సన్మానించిన ఆలయ కమిటీ



**పహాడీ షరీఫ్, ఫిబ్రవరి 12 (నిఘా న్యూస్):** జల్పల్లి వాదన్నగూడ అటవీ ప్రాంతంలో వెలిసిన ప్రసిద్ధమైన గరిగుట్ట పెద్దమ్మ వారి జాతర ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. కౌన్సిలర్ శ్రీధర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ జహంగీర్, మల్లికార్జున్, మున్సిపల్ సూపర్వైజర్ కుమార్ లను ఆలయ కమిటీ ఘనంగా సన్మానించారు. జాతర ఉత్సవాలు ప్రశాంతంగా ముగియడంతో సహకరించిన నాయకులకు మున్సిపల్ అధికారులు సిబ్బందికి ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఇల్లు అమ్మకపోతే ప్రాణం తీస్తా

- ఇంటిపై దాడి చేసి వార్నింగ్ ఇచ్చిన నయీమ్ అనుచరుడు
- రెండేళ్లుగా బాధితులకు బెదిరింపులు
- సైదాబాద్ లో వెలుగు చూసిన ఘటన
- పోలీసులను ఆశ్రయించిన బాధితులు



**హైదరాబాద్, ఫిబ్రవరి 12 (నిఘా న్యూస్):** కిడ్నాప్ హత్యలు, బెదిరింపులకు పాల్పడి ఒక ఊపు ఊపిన మాజీ నక్సలైట్ నయీమ్ ఎన్కౌంటర్ జరిగి తొమ్మిది ఏళ్లు గడుస్తున్నా. ఇన్ని రోజులు చాపకింద నీరులా ఉన్న అతని అనుచరులు తాజాగా బెదిరింపులు, దాడులకు శ్రీకారం చుట్టిన ఘటన వెలుగు చూసింది. ఈ క్రమంలోనే అపార్ట్మెంట్లో ఫ్లాట్ అమ్మేయాలంటూ సైదాబాద్ లో నివాసముంటున్న మిర్చి వ్యాపారిని నయీమ్ అనుచరుడు రెండేళ్లుగా బెదిరిస్తున్నాడు. అతని వినక పోవడంతో బాధితుడి ఇంటిపై దాడి చేసిన మార్చి 30లోపు ఇల్లు అమ్మాలని లేనిపక్షంలో అందర్ని చంపేస్తానని నయీమ్ అనుచరుడు వార్నింగ్ ఇచ్చిన ఘటన సైదాబాద్ పోలీసు స్టేషన్ పరిధిలో వెలుగు చూసింది. ఈ మేరకు బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు, బాధితుల కథనం మేరకు పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. వై.ప్రకాష్ తన కుటుంబంతో కలిసి సైదాబాద్ లక్ష్మి అపార్ట్ ఫ్లాట్ నెంబర్ ఒకటిలో 20 ఏళ్లుగా నివాసముంటున్నాడు. తొమ్మిది ఫ్లాట్స్ ఉన్న ఆ పార్ట్ నయీమ్ అనుచరుడు పి.శ్రీహరి కన్ను పడింది. ముందుగా పెంట్హౌస్ అద్దెకు తీసుకున్నాడు. మెల్లిమెల్లిగా దాన్ని స్వాదీనం చేసుకున్నాడు. ఆ తరువాత నాలుగు ఫ్లాట్స్ యజమానులను నయానో భయానో చేసి వాటిని కూడా స్వాధీనం చేసుకున్నాడు. ఆ తరువాత అతని కన్ను ప్రకాష్ నివాసముంటున్న ఫ్లాట్ పడింది. తనకు ఆ ఫ్లాట్ అమ్మాలంటూ రెండేళ్ల నుంచి బెదిరిస్తూ వస్తున్నాడు. ఈ క్రమంలోనే నీళ్లు, గేటు, అపార్ట్ రానీకయకపోవంలాంటి ఆటంకాలు కల్పించాడు. అయినా తాను ఫ్లాట్ అమ్మనని ప్రకాష్ ఖరాకండిగా చెప్పేశాడు. దీంతో రెచ్చిపోయిన శ్రీహరి అతని కుమారుడు ప్రసాద్ అతని కుటుంబ సభ్యులు బాధితుడి ఇంటిపై ఆదివారం రాత్రి దాడికి పాల్పడ్డారు. ఆ సమయంలో ప్రకాష్ ఇంట్లో లేక పోవడంతో అతను దాడి నుంచి తప్పించుకున్నాడు. ఇంట్లో ఉన్న ప్రకాష్ భార్య అనురాధ, కుమారుడు శ్యాంసుందర్ అల్లుడు సంతోష్ కడుపులో తన్ని కొట్టాడు. అడ్డువచ్చిన గర్భవతి ఐన కోడలును సైతం కొట్టారు. "మేము నయీమ్ అనుచరులం, చాలా హత్యలు చేశాం. మార్చి 30 లోపు ఫ్లాట్ అమ్మిఖాళీ చేయకుంటే ఏప్రిల్ లో అందర్ని చంపేస్తాం,ఎస్ కేసులు పెట్టి జైలులకు పంపిస్తాం" అంటూ బాధితులకు వార్నింట్ ఇచ్చి వెళ్లిపోయాడు. ప్రకాష్ ఇంట్లో వారం రోజుల్లో కుమారుడి పెళ్లి ఉండడంతో బాధితులు ఈ విషయాన్ని గోప్యంగా పెట్టారు. బుధవారం ఈస్ట్ జోన్ డిసిపి, సైదాబాద్ ఎసిపి, సిఐలను బాధితులు కలిసి శ్రీహరి ఆగడాలపై ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు నిర్వహించాలి

### వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్



**వైరా, ఫిబ్రవరి 12 (నిఘా న్యూస్):** బంజారాల ఆరాధ్య దైవమైన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించుకోవాలని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ పిలుపునిచ్చారు. వైరాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజక వర్గంలోని బంజారా నాయకులతో బుధవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఈనెల 15వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా సెలవదినాన్ని ప్రకటించిందని చెప్పారు. అదేవిధంగా జయంతి వేడుకలకు ప్రభుత్వం నిధులు కేటాయించడం హర్షనీయమన్నారు.నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో బంజారాలు ఈ జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వైరా మండల అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఏదునూరి సీతారాములు, వైరా మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాసరి దానియేలు, నాయకులు కట్ల రంగారావు బోళ్ల గంగారావు సూరంపల్లి రామారావు మంజీలాల్ నాయక్ పమ్మి అశోక్ కొప్పురావురి శబరి నాథ్ బీడీ కే రత్నం పాలేటి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో కూటమి నాయకులు



**ఉంగుటూరు, ఫిబ్రవరి 12 (నిఘా న్యూస్):** త్వరలో జరగనున్న ఉమ్మడి కృష్ణ, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ భారీ విజయం సాధించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని గన్నవరం నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు వద్రాణం హరిబాబునాయుడు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాల మేరకు గత నాలుగు రోజులుగా గన్నవరం నియోజకవర్గ మండల కమిటీల నాయకులతో నిర్విరామంగా సమావేశాలు నిర్వహిస్తూ ప్రతి ఒక్కరిని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సమాయత్తం చేస్తున్న ఎన్డీఏ కూటమి నాయకులు బుధవారం పెద్ద అవుటపల్లి గ్రామంలోని వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా పని చేస్తున్న వారిని కలిసి ఆలపాటి రాజేంద్రప్రసాద్ యొక్క ప్రచార కరపత్రాన్ని అందజేసి మొదటి ప్రాధాన్యత ఓటును ఆలపాటికి వేయాలని, భారీ మెజారిటీతో ఆలపాటిని పెద్దల సభకు పంపాలని కోరారు. ఈ సందర్భంగా వద్రాణం హరిబాబునాయుడు మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలో ఓటు హక్కు నమోదు చేసుకున్న గ్రాడ్యుయేట్ ఓటర్లను గుర్తించి వ్యక్తిగతంగా కలిసి ఎన్డీఏ కూటమి అనుసరిస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తున్నామని, రానున్న ఎన్నికల్లో ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు ఓటు వేయవలసిందిగా ప్రతి ఒక్క ఓటర్ ను కలుస్తామని తెలిపారు. ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ ప్రచార కార్యక్రమాల్లో పాల్గొని ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను భారీ మెజారిటీతో పెద్దల సభకు పంపించాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిసారిగా జరుగుతున్న ఎన్నికల్లో గెలుపే ప్రాధాన్యతగా పక్కా వ్యూహాలను అమలు చేయాలని నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గన్నవరం నియోజకవర్గ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు కోట వీరబాబు మాట్లాడుతూ విద్యావంతుడు, వినయశీలి, ప్రజా సమస్యల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉన్న ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించి పెద్దల సభకు పంపాలని ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఆలపాటికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని తెలిపారు. ఒక్క అవకాశం పేరుతో 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టివేసిందని ఇటీవల ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇటుక ఇటుక పేర్చుకుంటూ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టే దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో అభివృద్ధి జరుగుతుందని, ప్రతి ఒక్కరు ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి మద్దతు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి చిరుమామిళ్ల సూర్యనారాయణ ప్రసాద్ (సూర్యం), క్లస్టర్ ఇంచార్జి తంగిరాల శ్రీనివాసరావు, కొండేటి వెంకటేశ్వరావు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సర్వే పేరుతో ఇంట్లోకి చొరబడ్డ దొంగలు

### వృద్ధురాలిని కట్టేసి 15 లక్షల విలువ చేసే బంగారు నగలు చోరీ



**వైరా, ఫిబ్రవరి 12 (నిఘా న్యూస్):** సర్వే పేరుతో ఇంట్లోకి ప్రవేశించి వృద్ధురాలిపై దాడి చేసి సుమారు రూ.15 లక్షల విలువ చేసే బంగారు నగలను గుర్తు తెలియని దుండగులు అపహరించారు. ఇంట్లో వున్న 65 ఏళ్ల వృద్ధురాలి పై దుండగులు దాడి చేయడంతో పాటు ఆమె కాళ్లు,చేతులను కట్టేసి,నోటికి ప్లాస్టర్ వేసి ఈ చోరీకి పాల్పడ్డారు. వృద్ధురాలనే కనీస కనికరం లేకుండా దుప్పటితో ఆమెపై ముసుగు వేసి ఇద్దరు దుండగులు ఆమె పొట్టపై కూర్చుని గుండెతో పాటు పలు శరీర భాగాలపై పిడి గుద్దులు గుద్దారు.చోరీ అనంతరం ఆమెను బెడ్ రూంలో ఉంచి తలుపు బయట గడియ పెట్టి దొంగలు పరారయ్యారు.ఖమ్మం జిల్లా వైరా సుందరయ్య నగర్ లో ఉన్న ఓ ఇంట్లో బుధవారం పట్టపగలు ఈ చోరీ జరిగింది.ఒంటరిగా ఇంట్లో ఉన్న వృద్ధురాలు శీలం వెంకట్రావమ్మ పై దొంగలు దాడి చేసి చోరీకి పాల్పడ్డారు. సుందరయ్య నగర్ లో శీలం యుగంధర్ రెడ్డి లలిత దంపతులు నివాసముంటున్నారు. వీరితోపాటు యుగంధర్ రెడ్డి తల్లి వెంకట్రావమ్మ అదే ఇంట్లో నివసిస్తుంది. యుగంధర్ రెడ్డి కొత్తగూడెంలోనిపాలిటెక్నిక్ కళాశాలలో ఉద్యోగం నిర్వహిస్తున్నాడు. ఆయన భార్య లలిత వైరా లోని ఓ ప్రైవేట్ స్కూలులో టీచర్ గా పనిచేస్తుంది.బుధవారం ఉదయం 9 గంటలకు ఎప్పటిలాగే భార్యాభర్తలు యుగంధర్ రెడ్డి లలిత ఇంటి వద్ద నుంచి తమ విధులకు వెళ్లారు.అయితే 11 గంటల సమయంలో గుర్తు తెలియని నలుగురు యువకులు మారుతి షిఫ్ట్ డిజైర్ కారులో యుగంధర్ రెడ్డి ఇంటికి వచ్చారు.ఇంట్లో ఉన్న అతని తల్లి వెంకట్రావమ్మ వద్దకు వెళ్లిన ఆ దుండగులు తాము సర్వే కోసం వచ్చామని నమ్మ పలికారు. సర్వే పేరుతో ఇంట్లోకి ప్రవేశించిన దుండగులు ఆమెపై దుప్పటితో ముసుకు వేసి విచక్షణారహితంగా దాడి చేశారు. ఆమె చేతులను కాళ్లను కట్టేసిన దుండగులు ఆమె కేకలు వేయకుండా నోటికి ప్లాస్టర్ వేశారు.అనంతరం బెడ్ రూమ్ లో ఉన్న బీరువాలో దాచిన రూ. 15 లక్షలవిలువైన 18 తులాల బంగారు నగలను దొంగలు చోరీ చేశారు.వృద్ధురాలు వెంకట్రామ్మను బెడ్ రూమ్ లోనే ఉంచి తలుపు బయట గడియ పెట్టిన దొంగలు కారులో పరారయ్యారు.బుధవారం మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో ఇంటికి భోజనానికి వచ్చిన కోడలు లలిత చోరీ సంఘటన తెలుసుకొని వైరా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.సంఘటన స్థలాన్ని వైరా ఏసీపీ రెహమాన్, వైరా సీఐ నునావత్ సాగర్,ఎస్ ఐ వంశీకృష్ణ భాగ్యరాజు పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.పక్కా ప్రణాళిక ప్రకారమే ఈ చోరీ జరిగినట్లు పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. ప్రతి రోజు పగలు వృద్ధురాలు ఒక్కతే ఉంటుందని తెలిసిన వారే ఈ చోరీకి పాల్పడి ఉండవచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## పీఎం కిసాన్ సమ్మాన్ నిధి దరఖాస్తుకు 800 రూపాయలు

- అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఆన్ లైన్ కేంద్రం నిర్వాహకులు
- నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని
- సిపిఎం డిమాండ్



**వలిగొండ, ఫిబ్రవరి 12 (నిఘా న్యూస్):** వలిగొండ మండల కేంద్రంలో వెలువర్తి రోడ్డులో శ్రీవిద్య ఆన్లైన్ కేంద్రాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకుడు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి దరఖాస్తు కోసం వెళ్లిన లబ్ధిదారుల వద్ద ఒక్కొక్కరి చొప్పున ఎనిమిది వందల రూపాయలు తీసుకుంటూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నాడని అతనిపై జిల్లా స్థాయి అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. ఈ రకంగా అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఆన్లైన్ నిర్వాహకుల పట్ల ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం దుర్మార్గమని అధికారుల లాలూచీ వ్యవహారం మానుకోవాలని కోరారు. అక్రమంగా వసూలు చేసిన డబ్బులకు కనీసం రసీదు కూడా ఇవ్వడం లేదని అమాయక ప్రజల దగ్గర అక్రమ వసూళ్లు పాల్పడడం చాలా రోజుల నుంచి జరుగుతున్నట్లుగా ఉందని వెంటనే అతనిపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో అతనిపై లాలూచిగా వ్యవహరించే అధికారులపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని అధికారులను హెచ్చరించారు.



## విశాఖలో సముద్ర స్నానాలు

**విశాఖపట్నం, ఫిబ్రవరి 12 (నిఘా న్యూస్):** మాఘ పౌర్ణమి సందర్భంగా బుధవారం విశాఖ జిల్లాలో సాగర తీరాలు కిటకిటలాడాయి భక్తులు వేలాదిమంది సముద్ర స్నానాలు ఆచరించారు. విశాఖలోని ఆర్కే ఋషికొండ, అప్పికొండ బీచ్ లో కిటకిటలాడాయి.వేలాది మంది భక్తులు రావడంతో అధికారులు మహిళలు దుస్తులు మార్చుకునేందుకు తాత్కాలిక గదులు ఏర్పాటు చేశారు

## మేడ్చల్ శ్రీ చైతన్య ధన దాహానికి బాలిక బలి

- స్కూల్ ఫీజు కట్టలేదని విద్యార్థిని మందలించిన ప్రిన్సిపాల్
- మనస్థాపంతో ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన విద్యార్థిని అఖిల
- ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి
- పాఠశాల ఎదుట ధర్నా నిర్వహించిన విద్యార్థి సంఘాలు






**మేడ్చల్, ఫిబ్రవరి 12(నిఘా న్యూస్):** మేడ్చల్ పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని అఖిలను పాఠశాల ప్రిన్సిపల్ తరగతి గదిలోని మిగతా విద్యార్థుల ముందు మందలించడంతో తీవ్ర మనస్థాపానికి గురైన అఖిల ఇంటికి వెళ్లి ఆత్మహత్యానికి ప్రయత్నించిన ఘటన చోటు చేసుకుంది. దీంతో తల్లిదండ్రులు ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ బుధవారం సాయంత్రం చనిపోయింది. అంతకు ముందు విద్యార్థి తల్లిదండ్రులు పాఠశాల వద్దకు చేరుకొని గతంలో తమ కుమారుని కూడా తీవ్ర మానసిక శోభకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు తమ కూతురికి కూడా తీవ్ర మనోవేదనకు గురి చేశారని ఫీజు ఏదైనా బకాయి ఉంటే తల్లిదండ్రులుగా మాకు చెప్పాలని పిల్లలను ఏ విధంగా అడుగుతారని ప్రిన్సిపల్ పై మండిపడ్డారు. విషయం తెలుసుకున్న విద్యార్థి సంఘాలు పెద్ద ఎత్తున చేరుకొని పాఠశాల ఎదుట ధర్నా నిర్వహించారు. విద్యా అధికారులు స్పందించి ఫీజుల కోసం విద్యార్థులు వేధిస్తున్న ఈ పాఠశాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు.

## సింగరేణి మండల కేంద్రంలో సమ్మక్క సారక్క మినీ జాతర ఏర్పాట్లు



**సింగరేణి, ఫిబ్రవరి 12(నిఘా న్యూస్):** సింగరేణి మండల కేంద్రంలో పేరేపల్లి గ్రామపంచాయతీలో జమాలపల్లి ఇల్లందు వెళ్లే రహదారిలో ఎర్రబోడు పరిధిలో ఉన్న సమ్మక్క సారక్క మినీ జాతర ఏర్పాట్లు పూర్తయ్యాయి. సింగరేణి మండలం, ఇల్లందు శాసనసభ పరిధిలోని గ్రామాలు సమ్మక్క సారక్క దైవదర్శనం కోసం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొననున్నారు. కోరిన కోరికలు తీర్చే సమ్మక్క సారక్క జాతరకు ఆలయ కమిటీ వారు భక్తులకు ఎలాంటి సౌకర్యాలు ఏర్పడకుండా ప్రత్యేక వాహన పార్కింగ్, దుకాణాల సముదాయానికి స్థలం కేటాయించారు. మినీ జాతర భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని ఆలయ కమిటీ కోరారు.

## ఉప్పల్ స్టేడియంలో..

# సెలబ్రిటీ క్రికెట్ మ్యాచ్

- భద్రత ఏర్పాట్లపై సిపి సుధీర్ బాబు సమీక్ష
- ఈ నెల 14, 15 తేదీల్లో రోజుకు రెండు టీ20 మ్యాచ్ లు

**ఉప్పల్, ఫిబ్రవరి 12 (నిఘా న్యూస్):** పదకొండవ సీజన్ సెలబ్రిటీ క్రికెట్ లీగ్-2025 క్రికెట్ పోటీలలో భాగంగా ఈ నెల 14, 15 తేదీల్లో ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో రెండు రోజుల పాటు జరగనున్న టీ20 మ్యాచ్ ల నిర్వహణకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లపై రాజీవ్ గాంధీ ఉప్పల్ స్టేడియంలో రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు సీసీఎల్ నిర్వాహకులతో బుధవారం కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్టేడియం అధికారులు, జిహెచ్ఎంసి, విద్యుత్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులతో పాటు ఇంటెలిజెన్స్, స్పెషల్ బ్రాంచ్, రిజర్వ్ పోలీసు వంటి వివిధ పోలీసు విభాగాలు నుండి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో సీపీ సుధీర్ బాబు మాట్లాడుతూ ఉప్పల్ స్టేడియంలో జరిగే క్రికెట్ మ్యాచ్ ల శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా, తగిన విధంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, వివిధ భాషల సినిమా తారలు పాల్గొనే సెలబ్రిటీ క్రికెట్ పోటీలు కావటం వల్ల భారీ సంఖ్యలో ప్రేక్షకులు వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి జాగ్రత్తగా ఉండాలని అధికారులకు సూచించారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో జరుగనున్న అన్ని రకాల క్రికెట్ మ్యాచ్ ల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన అన్ని రకాల సెక్యూరిటీ పరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సెలబ్రెటీ క్రికెట్ లీగ్ ప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించారు. కూల్ డ్రింక్స్, ఇతర ఆహార పదార్థాల ధరలు నిబంధనల మేరకు ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్టేడియం పరిసరాల్లో సీసీటీవీలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు అవసరమైన




పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రతీ ఒక్కరి కదలికలూ సీసీటీవీ కెమెరాల్లో నిక్షిప్తం అవుతాయని పేర్కొన్నారు. మీడియా ప్రతినిధులకు, ఇతరులకు ఇచ్చే పాసుల జారీలో తగిన విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్బి డీసీపీ జి. నరసింహా రెడ్డి, ఎస్ఓటి డిసిపి రమణ రెడ్డి, ట్రాఫిక్ డిసిపి మల్లారెడ్డి, హెడ్ క్వార్టర్ డిసిపి శ్యాం, మల్కాజ్గిరి అడిషనల్ డీసీపీ వెంకటరమణ, అడిషనల్ డిసిపి సిఎస్డబ్ల్యు ఏసిపి శ్రీనివాసరావు, మల్కాజ్గిరి ఏసిపి చక్ర చక్రపాణి, సెలబ్రెటీ క్రికెట్ లీగ్ ఫౌండర్ విష్ణు వర్ధన్ ఇందూరి బృంద సభ్యులు, తదితర అధికారులు పాల్గొన్నారు.

## సత్ఫలితాలు ఇస్తున్న...

# పోలీసుల పరివర్తన కార్యక్రమం

### లొంగిపోయిన మావోయిస్టు మైథా ఆర్.పి.సి మిలిషియా ఇన్చార్జి




**చింతూరు, ఫిబ్రవరి 12 (నిఘా న్యూస్):** సిపిఐ మావోయిస్టు పార్టీ, మైథా ఆర్.పి.సి మిలిషియా ఇన్చార్జి అయిన కూరం సంతు( 25) సంవత్సరాలు, ఛత్తీస్ఘఢ్ రాష్ట్రం, సుక్మ జిల్లా, కొంట పోలీస్ స్టేషన్ పరిధి, మైథా పంచాయతీ, దుర్మ గ్రామస్థుడు రంపచోడవరం ఓ ఎస్ డి. జగదీష్ అడహల్లీ, చింతూరు ఏ ఎస్ పి పంకజ్ కుమార్ మీనా, పి.దివాకర్, అసిస్టెంట్ కమాండెంట్, ఎదుట బుధవారం లొంగి పోయాడు. అల్లూరి జిల్లాలో సత్ఫలితాలు ఇస్తున్న పరివర్తన కార్యక్రమం లొంగిపోయిన అనంతరం చింతూరు ఏఎస్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా సమావేశంలో రంపచోడవరం అడిషనల్ సూపరిం టెండెంట్ ఆఫ్ పోలీసు, ఆపరేషన్స్, జగదీష్ అడహల్లీ మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సదుపాయాలు సద్వినియోగం చేసుకోవాలని, జనజీవన స్రవంతిలో కలిసి వ్యక్తిగతంగా అభివృద్ధి చెందాలని అదే విధంగా తమ కుటుంబ సభ్యులను అభివృద్ధి పథంలో నడిచే విధంగా తోడ్పాడాలని మావోయిస్టులకు పిలుపినిచ్చారు. లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వ పరంగా రావలసిన అన్ని రాయితీలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ పంకజ్ కుమార్ మీనా అసిస్టంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు, ఛింతురు, టి.దుర్గాప్రసాద్, చింతూరు సర్కిల్ ఇనస్పెక్టర్, శ్రీ పి. దివాకర్, అసిస్టెంట్ కమాండెంట్, ఈ కోయ్ , 42 బిన్ సిఆర్పిఎఫ్ ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## కీసరగుట్ట పాలకమండలి ప్రమాణ స్వీకారం



**కీసర, ఫిబ్రవరి 12 (నిఘా న్యూస్)** కీసరగుట్ట పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకారంలో పాల్గోన్న తెలంగాణ శాసన మండలి చిప్ విప్ పట్నం మహేందర్ రెడ్డి,టీపీసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్. దేశంలో ప్రముఖ శైవ క్షేత్రమైన కీసరగుట్ట రామలింగేశ్వరస్వామి దేవస్థానం ఆలయ మహా మండపంలో జరిగే కీసరగుట్ట పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి,టీపీసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మల్లి పెద్ది సుధీర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి,రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ పాల్గోన్ని, రామలింగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తటాకం నారాయణ శర్మ చైర్మన్ గా, ట్రస్టు బోర్డు సభ్యులు ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గోన్నారు. ఈ సందర్భంగా ఆలయ పండితులు వేదమంత్రాలతో వారిని ఆశ్వీరదించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దక్షిణ భారతవానిలో ప్రసిద్ధి చెందిన శైవక్షేత్రమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయంలో అన్ని కులాల,అన్ని మతాల దేవుళ్లను సమదృష్టితో చూసిన నాయకుడని కొనియాడారు. సభ్యులందరూ దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



## మిర్చి కనీస మద్దతు ధర 25 వేలు చెల్లించాలి

### ఖమ్మంలో మిర్చి బోర్డును ఏర్పాటు చేయాలి

### ఈనెల 17న రైతు సంఘం ఆధ్వర్యంలో మిర్చి రైతుల ధర్నా

**ఖమ్మం, ఫిబ్రవరి 12 (నిఘా న్యూస్):** మిర్చి రైతులకు మార్కెట్ లో 25 వేలు కనీస మద్దతు ధర కల్పించి రైతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని, ఖమ్మంలో మిర్చి బోర్డును ఏర్పాటు చేయాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని అష్ణగుర్తి గ్రామంలోని మిర్చి రైతుల కల్లాలను సిపిఐ(ఎం) నేతలు సుంకర సుధాకర్, తూము సుధాకర్ లతో కలిసి భూక్యా వీరభద్రం పర్యటించారు. మిర్చి రైతులతో మాట్లాడి పెట్టిన పెట్టుబడి, ప్రస్తుత మార్కెట్ లోని ధరల గురించి అడిగి తెలుసుకున్నారు. మార్కెట్లో సరైన రేటు లేక కల్లాలోనే మిర్చి పంటను ఉంచామని, మద్దతు ధర లేకపోతే కుటుంబాలు అప్పులపాలు అవుతుందని, ప్రభుత్వాలు ఆదుకోకపోతే మరణమే శరణం అని రైతులు చిత్తారు వెంకట నర్సయ్య, రామారావు సిపిఎం బృందం ముందు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను ఓదార్చిన అనంతరం భూక్యా వీరభద్రం మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 25వేల కనీస మద్దతు ధరను మిర్చి పంటకు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ఖమ్మంలో మిర్చి బోర్డును ఏర్పాటు వెంటనే చేయాలని కోరారు. ఫిబ్రవరి 17న ఖమ్మం మిర్చి మార్కెట్ వద్ద రైతు సంఘం ఆధ్వర్యంలో జరిగే మహాధర్నాకు సిపిఎం పార్టీ సంపూర్ణంగా మద్దతు ఇస్తుందని తెలిపారు. మిర్చి రైతులు అధిక సంఖ్యలో పాల్గొని మిర్చి రైతుల ధర్నాను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వాలు స్పందించకపోతే రైతులను సమీకరించి మిర్చి రైతుల పక్షాన పోరాడుతామని తెలిపారు.

## ప్రతి ఒక్కరిలో పరమత సహనం పెరగాలి

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి






**జిన్నారం, ఫిబ్రవరి 12 (నిఘా న్యూస్):** విశ్వంలోని అన్ని మతాల సారాంశం ఒక్కటేనని, ప్రతి ఒక్కరు పరమత సహనాన్ని పెంపొందించుకోవాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. జిన్నారం మండల పరిధిలోని శివనగర్ లో ఏర్పాటు చేసిన జామియా మదర్సా 84 వ వార్షిక ఉత్సవంలో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మినీ ఇండియాగా పేరు పొందిన పటాన్చెరు నియోజకవర్గంలోని అన్ని మతాల ప్రార్థన మందిరాలు నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందించడం జరిగిందని గుర్తు చేశారు. సొంత నిధులతో గుడిలు, చర్చిలు, మసీదులు నిర్మించి దైవచింతనను పెంపొందించామని తెలిపారు. భవిష్యత్తులోను అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## మేడారం మినీ జాతరకు పోటెత్తిన భక్తులు



**మేడారం, ఫిబ్రవరి 12 (నిఘా న్యూస్):** ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలోని వనదేవతలు సమ్మక్క, సారలమ్మ చిన్నజాతర ఘనంగా ప్రారంభమైంది. రెండేళ్లకోసారి జరిగే మహాజాతర తర్వాత చిన్నస్థాయిలో జరిగే వేడుక ఇది. జాతరకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. జంపన్న వాగులో స్నానాలు ఆచరించి వనదేవతలను దర్శించుకుంటున్నారు. అమ్మవార్లకు బంగారాన్ని (బెల్లం) కానుకగా సమర్పిస్తున్నారు.

# అడిగినంత లంచం ఇవ్వలేదనే ఇల్లు కూల్చివేశారు

- కోర్టు తీర్పు, జీవో నంబర్ 58 ప్రకారం పట్టాలు ఉన్నవి
- కాప్రా రెవెన్యూ అధికారులపై ఆస్తి, పరువు నష్టం దావా వేస్తా
- విలేకరుల సమావేశంలో బాధితుడు మంత్రి లక్ష్మణ్





**కాప్రా, ఫిబ్రవరి 12(నిఘా న్యూస్):** కాప్రా రెవెన్యూ మండలం పరిధిలోని సర్వే నంబర్ 199/28లో మంగళవారం రెవెన్యూ అధికారులు చేపట్టిన కూల్చివేతలు అన్యాయంగా, అమానవీయంగా చేపట్టారని స్థల యజమాని మంత్రి లక్ష్మణ్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం చర్లపల్లి డివిజన్ చక్రిపురంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో బాధితుడు మంత్రి లక్ష్మణ్ మాట్లాడుతూ సర్వే నంబర్ 199/28 స్థలాన్ని తన తండ్రి మంత్రి అడివయ్య 28 సంవత్సరాల క్రితం కొనుగోలు చేశారని తెలియజేశారు, 2011లో తాము నిర్మాణాలు చేపట్టే క్రమంలో అప్పటి కీసర రెవెన్యూ మండలం అధికారులు అడ్డుకున్నారని, తాము కోర్టుని ఆశ్రయించామని, కోర్టులో తమకు అనుకూలంగా తీర్పు వచ్చిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 58 జీవో నిబంధనల ప్రకారం తమ కుటుంబ సభ్యులకు ప్రభుత్వం పట్టాలు జారీ చేశారని తెలిపారు. అప్పటినుండి స్థలం తమ ఆధీనంలోనే ఉందని వివరించారు. అకస్మాత్తుగా ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా, నోటీసులు ఇవ్వకుండా పోలీసు బందోబస్తుతో రెవెన్యూ అధికారులు వచ్చి దశాబ్దాల క్రితం నిర్మించుకున్న కట్టడాలను అన్యాయంగా, అమానవీయంగా జెసిబిల సాయంతో కూల్చివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కూల్చివేతలు చేపట్టడానికి కారణాలు అడిగే అవకాశం ఇవ్వకుండా పోలీసులతో తనను అడ్డుకున్నారని వాపోయారు. అధికారులు మధ్యవర్తుల ద్వారా తనను డబ్బులు అడిగారని మంత్రి లక్ష్మణ్ ఆరోపించారు. సంబంధిత కొనుగోలు పత్రాలు, కోర్టు తీర్పు కాపీలు, 58 జీవో పట్టాలు చూపించారు. కాప్రా రెవెన్యూ మండలం అధికారులు అన్యాయంగా తమ ఆస్తులను కూల్చివేసినందుకు తాను కోర్టును ఆశ్రయించి ఆస్తి, పరువు నష్టం దావా వేస్తానని తెలిపారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com